



# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



## భారత ప్రధాని నరేంద్ర మోదీకి టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు లేఖ





### డియర్ శ్రీ నరేంద్ర దామోదరదాస్ మోదీజీ


ఎన్టీఆర్ శతజయంతి సందర్భంగా ప్రత్యేక నాణెం విడుదల చేయడం పై టీడీపీ పొలిట్ బ్యూరో మీకు ధన్యవాదాలు తెలిపింది. నాణెం విడుదల విషయంలో చొరవ తీసుకున్న కేంద్రానికి , మీకు ప్రత్యేక ధన్యవాదాలు, నేడు హైదరాబాద్ ఎన్టీఆర్ భవన్‌లో నిర్వహించిన పోలిట్ బ్యూరో సమావేశం మీ నిర్ణయాన్ని స్వాగతించింది. నాణేన్ని విడుదల చేయడానికి 2023 మార్చి 20న గెజిట్ నోటిఫికేషన్‌ను విడుదల చేసినందుకు మీ నాయకత్వంలోని భారత ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ పొలిట్‌బ్యూరో తీర్మానం చేసింది. ఎన్టీఆర్ తెలుగు వారి ఆత్మగౌరవానికి ప్రతీక ఎన్టీఆర్‌ని సన్మానించడమంటే తెలుగు వారిని గౌరవించడమే. ఎన్టీఆర్ 100వ జయంతిని పురస్కరించుకుని నాణెం విడుదల చేస్తున్నందుకు తెలుగు ప్రజల తరపున, తెలుగుదేశం పార్టీ తరపున, వ్యక్తిగతంగా నా తరుపున మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

(NARA CHANDRABABU NAIDU)




# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

Voice of the leader

సమాజంలో పేదరికాన్ని పూర్తిగా నిర్మూలించాలి. ప్రతి కుటుంబాన్ని ఒక యూనిట్‌గా తీసుకోవాలి. ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధిలోకి తీసుకు రావాలి. పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి ఒక్కరికీ అవకాశం వస్తుంది.

FIRST MULTIMEDIA E-PAPER IN ANDHRA PRADESH

# తెలుగుజాతి చరిత్రగతిని మార్చిన టిడిపి

- నేడు 41వ ఆవిర్భావ దినోత్సవం



తెలుగుదేశం పార్టీ ఆవిర్భావమే ఒక చరిత్ర. ఇది కేవలం అధికారం కోసం ఆవిర్భవించిన పార్టీ కాదు. తెలుగునాట అతిపెద్ద సామాజిక విప్లవానికి నాంది పలికింది. నాలుగు గోడల మధ్యకే పరిమితం అయిన రాజకీయం తెలుగుదేశం ఆవిర్భావంతో సామాన్యుని ముంగిటకు చేరింది. మదారాసీ పరదాల మాటున మగ్గిపోతున్న తెలుగుజాతి ఔన్నత్యానికి ఎన్టీఆర్ వెలుగును ప్రసాదించారు. చంద్రబాబు హయాంలో ఆ వెలుగు విశ్వవ్యాప్తం అయింది. నారా లోకేష్ ఆ వెలుగు మసకబారకుండా మరింతగా వన్నె



తెస్తున్నారు. దేశంలోనే తెలుగుదేశం పార్టీకి ఒక ప్రత్యేకత వున్నది. దేశ రాజకీయ యవనికపై దశాబ్దాలుగా ప్రస్థానం సాగిస్తున్న అతికొద్ది ప్రాంతీయ పార్టీలలో తెలుగుదేశం ముందువరుసలో వుంది.

**అతిపెద్ద సామాజిక విప్లవానికి నాందిపలికిన టిడిపి**
**దేశ రాజకీయాలకు దిక్సూచి**
**సంక్షేమం, అభివృద్ధికి సరికొత్త ప్రామాణికాలు**
**సామాజిక న్యాయంకు నిలువెత్తు నిదర్శనం**
**బడుగులకు అధికారంలో భాగస్వామ్యం**
**ఎన్టీఆర్.. చంద్రబాబు.. లోకేష్.. ముగ్గురూ ముగ్గురే**



వర్తమాన రాజకీయాలలో తెలుగుదేశం పార్టీకి ఎదురైనన్ని సవాళ్లు మరే ఇతర పార్టీకి ఎదురుకాలేదు. ఎన్నో సవాళ్లు, ప్రతికూల పరిస్థితులకు తట్టుకొని మనుగడ సాగించడం తెలుగుదేశం పార్టీకే చెల్లింది. అందుకు పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ వేసిన పునాది, చంద్రబాబు

IIలో

# లోకేష్ ... ప్రజాసేవకు ప్రతిరూపం



- మండలి సభ్యునిగా ఆరేళ్ల పదవీకాలం పూర్తి
- టిడిపి శ్రేణులకు సరికొత్త భరోసా
- నియంతృత్వం పై అలుపెరుగని పోరాటం
- చట్టసభల హుందాతనాన్ని పెంపొందించిన లోకేష్

వర్తమాన రాజకీయాలలో ప్రజాప్రతినిధి అన్న పదానికి అర్థాలు మారిపోయాయి. యువత సైతం రాజకీయాలను తమ కెరీర్ గా ఎంచుకునేందుకు తటపటాయిస్తున్న పరిస్థితి. ఈ పరిస్థితుల్లో రాజకీయాలకు ఒక హుందాతనాన్ని, ఒక క్రేజ్ ను కల్పించింది. యువత సైతం ఆకర్షితులు అయ్యేలా చేయటం అంటే అంత ఆషామాషీ కాదు. అయితే తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంతో ఇలాంటి అసాధ్యాలెన్నో సుసాధ్యం అయ్యాయి. నాడు ఎన్టీఆర్, నేడు చంద్రబాబు నాయుడు లు రాజకీయాలకు ఒక హుందాతనాన్ని, పవిత్రతను చేకూర్చారు. ఇప్పుడదే బాటలో నారా లోకేష్ ఆ సంప్రదాయాన్ని కొనసాగిస్తున్నారు. తన రాజకీయ ప్రస్థానాన్ని ఒక మహాయజ్ఞంలా కొనసాగిస్తున్నారు. పెద్దల సభగా వ్యవహరించే శాసనమండలి లో సభ్యునిగా అరంగేట్రం చేసిన లోకేష్ ఎంతో పరిణితి కనబరిచారు. తాత, తండ్రి ల పేరు ప్రతిష్టలు ఏమాత్రం మసకబారనీయకుండా, తనదైన శైలిలో హుందాతనం కూడిన రాజకీయాలు నడిపి శాసనమండలి చరిత్రలో తనకంటూ ఒక ప్రత్యేక పేజీ సృష్టించుకున్నారు. తెలుగుదేశం పార్టీ కే కాదు, రాష్ట్రానికి సైతం మంచి భవిష్యత్ ఇవ్వగలరన్న భరోసా ప్రజలకు కలిగించటం లో లోకేష్ సఫలీకృతులయ్యారు. లోకేష్ మూర్తీభవించిన మానవత్వానికి ప్రతిరూపం. లోకేష్ బాట అభివృద్ధి. టిడిపి బరువును,

IIలో



ఇలా గోడలు దూకేవాడిని, కోళ్లు ఎత్తుకెళ్లేవాడిని ఇంకా చాలా చేసేవాడిని!



# థాంక్స్ టు నరేంద్ర మోదీ

- టిడిపి పొలిట్ బ్యూరోలో తీర్మానం

**మహానాడు నిర్వహణ, ఎన్టీఆర్ శతజయంతి, పార్టీ మ్యానిఫెస్టోల కోసం ప్రత్యేక కమిటీలు**
**ఈనెల 30 నుంచి మే 28 లోగా 100 సమావేశాలు**
**జీవో నంబరు 1 వెనక్కు తీసుకోవాలి**
**యువతకు 40 శాతం స్థానాలు**
**ఇంటింటికి తెలుగుదేశం చరిత్ర**

ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల సందర్భంగా ఎన్టీఆర్ ముఖచిత్రంతో కూడిన వంద రూపాయల నాణేన్ని విడుదల చేసినందుకు ప్రధాని నరేంద్ర మోదీకి తెలుగుదేశం పార్టీ కృతజ్ఞతలు తెలిపింది. హైదరాబాద్ ఎన్టీఆర్ భవన్ లో మంగళవారం జరిగిన పార్టీ పొలిట్ బ్యూరో సమావేశంలో ఈ మేరకు తీర్మానం చేశారు. ఇందుకు

16లో

పొలిట్ బ్యూరో సమావేశం పూర్తి వివరాలు 15,16వ పేజీలలో..

# వడ్డెర్లను చట్టసభకు పంపే బాధ్యత తీసుకుంటా

- నారా లోకేష్ వెల్లడి

IIIలో



- ◆ బీసీల రక్షణకోసం ప్రత్యేక చట్టం
- ◆ బీసీ కార్పొరేషన్ పునర్నిర్మాణం చేసి
- ◆ దామాషా ప్రకారం నిధులు కేటాయింపు
- ◆ సత్యపాల్ కమిటీ నివేదిక అమలుకు చర్యలు
- ◆ గొర్రెలు మేపుకునేందుకు బంజరు భూముల కేటాయింపు
- ◆ రజకులకు వాషింగ్ మెషిన్లు, 500 యూనిట్ల ఉచిత విద్యుత్
- ◆ బీసీ సామాజిక వర్గీయులకు లోకేష్ హామీ

చైతన్యరథం

# వడ్డెర్లను చట్టసభకు పంపే బాధ్యత తీసుకుంటా



(మొదటిపేజి తరువాయి)

టిడిపి తరపున వడ్డెర సామాజిక వర్గీయులను చట్టసభకు పంపించే బాధ్యత తాను స్వీకరిస్తానని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హామీ ఇచ్చారు. అన్యాక్రాంతమైన. కబ్జాకు గురైన క్వారీలను తిరిగి స్వాధీనం చేసుకొని వడ్డెర్లకు అప్పగిస్తామని చెప్పారు. యువగళం పాదయాత్రలో భాగంగా మంగళవారం పెనుగొండ నియోజకవర్గం పాలసముద్రం వద్ద బీసీ సామాజిక వర్గీయులతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీలు లేవనెత్తిన సందేహాలకు లోకేష్ సమాధానమిచ్చారు. బీసీలకు పుట్టినిల్లు టిడిపి. బీసీలకు ఆర్థిక. రాజకీయ స్వాతంత్ర్యం వచ్చింది టిడిపి వల్లే.

జీసీలకు మొదట 20 శాతం రిజర్వేషన్లు ఇచ్చింది ఎన్టీఆర్. ఆ తరువాత 34 శాతానికి



పెంచింది చంద్రబాబు. అని వివరించారు. టిడిపి హయాంలో ఆదరణ పథకం ద్వారా చేతి వృత్తులు చేసే వారిని ఆదుకున్నట్లు చెప్పారు. జగన్ బీసిలకు ఇచ్చిన రిజర్వేషన్లు 10 శాతం తగ్గించి 16,500 మందిని పదవులకి దూరం చేశారన్నారు. వైసిపి పాలనలో బీసీల పై దాడులు పెరిగిపోయాయి.

.25 వేల అక్రమ కేసులు బీసీల పై కేసులు పెట్టారని ఆరోపించారు. టిడిపి గెలిచిన వెంటనే బీసీల రక్షణ కోసం ప్రత్యేక బీసీ రక్షణ చట్టం తీసుకొస్తాం. న్యాయ పోరాటానికి అయ్యే ఖర్చు కూడా ప్రభుత్వమే భరిస్తుందని చెప్పారు. బీసీ కార్పొరేషన్ పునర్నిర్మాణం చేసి దామాషా ప్రకారం నిధులు కేటాయిస్తామని వెల్లడించారు. బీసీలో ఉన్న ఉపకులాల వారీగా కమ్యూనిటీ భవనాలు నిర్మాణం చేసే బాధ్యత తాను తీసుకుంటానని చెప్పారు.

నిన్న పెనుకొండ అనకొండ మాజీ మంత్రి శంకరనారాయణ పై నేను స్పష్టమైన ఆరోపణలు చేశాను. ఆర్ అండ్ బి మినిస్టర్ గా పనిచేసిన ఆయన నియోజకవర్గానికి పీకింది ఎంటి అని అడిగితే బూతులు తిడుతున్నారని లోకేష్ చెప్పారు. నేను చేసిన ఆరోపణలకి సమాధానం చెప్పలేదు అంటే అన్ని నిజాలు అని ఎమ్మెల్యే ఒప్పుకున్నట్టేనా అని అన్నారు. నేను ఇంకా రెండు రోజులు నియోజకవర్గంలో ఉంటా ఆయన పీకింది ఏమైనా ఉంటే చర్చకు రావాలి అని సవాల్ చేశారు. గీత కార్మికులను ఆదుకుంది టిడిపి. ఆదరణ పథకం ద్వారా పనిముట్లు అందించాం. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే మద్యం షాపుల్లో గీత కార్మికులకు రిజర్వేషన్ అమలు చేస్తాం. నీరా కేఫ్ లకు అనుమతులు ఇస్తాం.

గీత కార్మికులపై కేసులు పెట్టి వేధిస్తున్నారని చెప్పారు. జగన్ అక్రమ మద్యం వ్యాపారం కోసమే గీత కార్మికులను ఇబ్బంది పెడుతున్నారని ఆరోపించారు.

టిడిపి గెలిచిన వెంటనే 10 లక్షల చంద్రన్న భీమా ని మరింత పటిష్టంగా అమలు చేస్తామని వెల్లడించారు. బీసీల్లో ఉపకులాల్లో ఉన్న డిమాండ్ల పరిష్కారం కోసం మేము సత్యపాల్ కమిటీ వేసాం. ఆ రిపోర్ట్ ని వైసిపి ప్రభుత్వం పక్కన పడేసింది. మేము వచ్చిన తరువాత సత్యపాల్ కమిటీ రిపోర్ట్ ఇచ్చిన సూచనలు అమలు చేస్తామని వివరించారు. ఇక్కడ ఎంపి యుట్యూబ్ లో పీకింది తప్ప ఢిల్లీ లో పీకింది ఏమి లేదు. బీసీల సమస్యల కోసం ఇక్కడ ఎంపి ఒక్క రోజు కూడా మాట్లాడలేదని విమర్శించారు.

2017లో బోయ. వాల్మీకి లను ఎస్టీల్లో చేర్చాలని టిడిపి ప్రభుత్వం అసెంబ్లీ లో తీర్మానం చేసి కేంద్రానికి పంపినట్టు లోకేష్ తెలిపారు.



నాలుగేళ్లు పడుకొని జగన్ ఇప్పుడు బోయ. వాల్మీకలను మోసం చేశాడు. కొత్త తీర్మానం పేరుతో కొత్త డ్రామా కి తెర లేపాడు. కేవలం నాలుగు జిల్లాల్లో ఉన్న వారిని మాత్రమే ఎస్టీల్లో చేర్చాలని తీర్మానం చేసాడని విమర్శించారు.

గొర్రెలు కొనుగోలు. ఇన్స్యూరెన్స్ కి టిడిపి ప్రభుత్వం సహాయం అందించింది. వైసిపి నాయకులు బంజరు భూములను కబ్జా చేశారు. వాటిని వెనక్కి తీసుకొని గొర్రెలు మేపుకోవడనికి కురుబలకి కేటాయిస్తాం అని వెల్లడించారు. గోపాలమిత్ర పథకాన్ని జగన్ అటక ఎక్కించారు. టిడిపి గెలిచిన వెంటనే గోపాలమిత్ర పథకాన్ని అమలు చేస్తామని చెప్పారు. ప్రతి నియోజకవర్గంలో ఇండస్ట్రియల్ క్లస్టర్స్ ఏర్పాటు చేసి బిసిలకు భూములు కేటాయిస్తాం. బీసీలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దుతాం.

టిడిపి హయాంలో కీలక పదవులు అన్ని బిసిలకు ఇచ్చాం. జగన్ పాలనలో కీలక పదవుల్లో ఎవరు ఉన్నారో బీసీ సోదరులు ఆలోచించాలి అని విజ్ఞప్తి చేశారు. చేనేత కార్మికుల సమస్యల పట్ల నాకు అవగాహన ఉంది. టిడిపి హయాంలో యార్న్ సబ్సిడీ. పట్టు సబ్సిడీ. కలర్ సబ్సిడీ ఇచ్చామని చెప్పారు. జగన్ పాలనలో 60 మంది చేనేత కార్మికులు ఆత్మహత్య చేసుకుంటే ఆదుకోలేదు. యార్న్ సబ్సిడీ. పట్టు సబ్సిడీ. కలర్ సబ్సిడీ అన్ని జగన్ ప్రభుత్వం ఎత్తేసిందని విమర్శించారు. పవర్ లూమ్ కి 500 యూనిట్లు. చేనేత మగ్గం ఉన్నవారికి 200 యూనిట్లు ఉచిత విద్యుత్ ఇస్తామని హామీ ఇచ్చారు. రజకలను ఆదుకుంది టిడిపి. శాసనమండలికి పంపింది టిడిపి. వాషింగ్ మెషిన్. ఐరెన్ బాక్సులు అందజేసింది టిడిపి. ఇప్పుడు రజకులకి ఇచ్చిన సంక్షేమ కార్యక్రమాలు అన్ని జగన్ ప్రభుత్వం రద్దు చేసింది. టిడిపి గెలిచిన వెంటనే రజకులకి వాషింగ్ మెషిన్ తో పాటు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ అందజేస్తాం. డ్రై క్లీనింగ్ షాపులు ఏర్పాటు చేసుకోవడానికి సహాయం అందిస్తాం అని లోకేష్ వెల్లడించారు.

# తెలుగుజాతి చరిత్రగతిని మార్చిన టిడిపి

(మొదటిపేజి తరువాయి)

దానిని పటిష్టం చేసిన వైనం అందుకు ప్రధాన కారణం. తెలుగునేలపై అతిపెద్ద సైన్యం తెలుగుదేశం పార్టీ స్వంతం. 40 ఏళ్ల తర్వాత కూడా తెలుగునాట 40 శాతం ఓటింగ్ కలిగి వుండటం సాధారణ విషయం కాదు. 2019 ఎన్నికలలో అతితక్కువ స్థానాలకు పరిమితం అయినప్పటికీ టిడిపికి 40 శాతం ఓట్లు రావటం గమనార్హం. టిడిపి ఆవిర్భావం నుంచి జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్ తోనే రాజకీయ పోరాటం జరిపింది. ఆ పార్టీని కూకటివేళ్లతో పెకలించి 1983 వ సంవత్సరంలో ఎన్టీఆర్ తెలుగుజాతి సత్తాను ప్రపంచానికి చాటారు. కేవలం అధికారం చేపట్టడమే గాక. తెలుగుజాతి గౌరవాన్ని, ప్రతిష్టను పెంపొందించడం, తెలుగు ప్రజల జీవన ప్రమాణాలను పెంపొందించడం. పేద. బడుగు. బలహీన వర్గాలలో జీవనరేఖలు వికసింప చేయుటం వంటి అంశాలు రాష్ట్ర చరిత్రలో టిడిపికి చెరగని ముద్ర వేశాయి.

టిడిపి మూల సిద్ధాంతం లోనే సామాజిక న్యాయం ఇమిడి ఉన్నది. ఎన్టీఆర్ తొలి కేబినెట్‌ను పరిశీలిస్తే సామాజిక న్యాయం ఏ స్థాయిలో అమలైంది అవగతమవుతుంది. అత్యంత కీలకమైన శాఖలను ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు కేటాయించారు. నేటికీ సామాజిక న్యాయం నూరుశాతం అమలవుతున్నది ఒక్క తెలుగుదేశం పార్టీలోనే అంటే అతిశయోక్తి కాదు. దేశంలో మరే ప్రాంతీయ పార్టీకి లేని విధంగా అత్యున్నత స్థాయిలో విధాన నిర్ణాయక మండలి (పొలిట్ బ్యూరో) ఒక్క టిడిపికి మాత్రమే వుంది. ఆ మండలిలో సభ్యుల సామాజిక వర్గాలను పరిశీలిస్తే టిడిపిలో అసలైన సామాజిక న్యాయం అమలవుతున్న విషయం స్పష్టమవుతుంది. టిడిపి హయాంలో ప్రవేశ పెట్టిన ఎన్నో పథకాలు సంక్షేమం అన్న పదానికి భాష్యం చెప్పాయి. ఆ పథకాలు దేశ రాజకీయాలకు ఒక ప్రామాణికంగా, దిక్సూచిగా మారాయి. రెండు రూపాయలకే కిలో బియ్యం పథకం ప్రవేశ పెట్టడం అప్పట్లో ఒక చరిత్ర. ఆ పథకం దేశవ్యాప్తంగా ఆహారభద్రత చట్టం రూపకల్పనకు దారితీసింది. మహిళలకు ఆస్తిలో సమాన హక్కు, విద్య, ఉద్యోగాలలో రిజర్వేషన్ లు, పేదలకు జనతా వస్త్రాలు, పక్కా గృహాలు, తెలుగు గ్రామీణ క్రాంతి పథం వంటి పథకాలు. వివిధ రకాల పేర్లతో నేటికీ చలామణి అవుతూనే వున్నాయి. అనంతరం పార్టీ సారథ్య బాధ్యతలు స్వీకరించిన చంద్రబాబు పార్టీని మరో స్థాయికి తీసుకెళ్లారు. అభివృద్ధి, సంక్షేమం జోడు గుర్రాల స్వారీ మాదిరి పరుగులు పెట్టించారు. ఎప్పటికప్పుడు అందివస్తున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని పాలనకు జోడించి గుడ్ గవర్నెన్స్ కు రూపకల్పన చేసి ప్రపంచమంతా తెలుగునేల వైపు తలతిప్పి చూసేలా చేశారు. ఐటి విప్లవాన్ని సృష్టించారు. యువతను ఉద్యోగాల కోసం వెంపర్లాడే స్థితి నుంచి ఉద్యోగాలు ఇచ్చే స్థాయి పారిశ్రామిక వెత్తలుగా తీర్చిదిద్దారు. నేడు ప్రపంచంలో అగ్రగాములుగా గుర్తింపు పొందిన దేశాల ఆర్థిక వ్యవస్థల్లో తెలుగు పారిశ్రామిక వేత్తలు కీలక భూమిక పోషిస్తున్నారంటే అందుకు చంద్రబాబు దూరదృష్టితో చేపట్టిన నిర్ణయాలే కారణం. తెలుగుదేశం పార్టీ వెనుకబడిన వర్గాలకు రాజకీయాధికారం భాగస్వామ్యం కల్పించింది. తెలంగాణ లో పటేల్, పట్వారీ వ్యవస్థల రద్దు తో వెనుకబడిన వర్గాలు స్వేచ్ఛా వాయువులు పీల్చుకున్నాయి. నేడు తెలంగాణ లో వివిధ పార్టీలలో ఉన్నత స్థానాలలో వున్న బిసి నాయకులలో చాలామందికి తెలుగుదేశం పార్టీయే రాజకీయంగా జన్మనిచ్చింది. స్థానిక సంస్థలలో రిజర్వేషన్ లు కల్పించటం ద్వారా బిసి వర్గాలు స్థానిక స్వపరిపాలన లో భాగస్వాములు అయ్యారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు రెండింటిలోనూ పార్టీ అధ్యక్షులుగా బిసి వర్గాలకు చెందిన కింజరాపు అచ్చెన్నాయుడు, కాసాని జ్ఞానేశ్వర్ లు కొనసాగుతున్నారు. వర్తమాన రాజకీయాల్లో పూటకొక పార్టీ మారుతున్న నాయకులు మనకు తారస పడుతున్నారు. అయితే గత 40 సంవత్సరాలుగా రాజకీయ ఒడిదుడుకులు. వత్తిళ్లు. ప్రలోభాలు. బెదిరింపులు కు లొంగకుండా ఒకే పార్టీలో రాజకీయ ప్రస్థానం సాగిస్తున్న నాయకులు టిడిపిలో పదుల సంఖ్యలో వున్నారు. ఈ అరుదైన ఘనత మరే ఇతర ప్రాంతీయ పార్టీలోనూ కానరాదు. అంతేగాక క్షేత్ర స్థాయిలోనూ నాలుగు దశాబ్దాలుగా ఏ విధమైన పదవులు ఆశించకుండా పార్టీ పతాకం మోస్తున్న కార్యకర్తలు తెలుగునేల నలుచెరగులా వున్నారు. కుల. మత. వయో.లింగ భేదాలకు అతీతంగా వున్న కార్యకర్తల శ్రేణి టిడిపికి రక్షాకవచంగా వుంది. టిడిపికి చంద్రబాబు వంటి నాయకుడు తరగని ఆస్తి. చంద్రబాబు నాయకత్వంలో సుశిక్షితుడైన సైనికుని తరహాలో పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పార్టీ శ్రేణులలో పోరాట స్ఫూర్తి నింపుతున్నారు. ఈ విధంగా తెలుగుజాతి చరిత్రపై చెరగని పచ్చబొట్టు లా తెలుగుదేశం పార్టీ నిలిచింది. నేడు నాలుగు దశాబ్దాల ప్రస్థానాన్ని విజయవంతంగా ముగించుకొని 41 వ ఏట అడుగు పెట్టింది. ఇదే సంవత్సరం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు శతజయంతి ఉత్సవాలు రావటం విశేషం. ఈ సందర్భంలో మరో నాలుగు దశాబ్దాల పాటు పార్టీని తిరుగులేని శక్తిలా తీర్చిదిద్దేందుకు చంద్రబాబు ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు.

# యువ న్యాయవాదులకు నైపుణ్య శిక్షణ

- నారా లోకేష్ వెల్లడి



టిడిపి అధికారంలోకి రాగానే యువ న్యాయవాదుల నైపుణ్యాభివృద్ధి కి చర్యలు తీసుకుంటామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్రలో మంగళవారం పెనుగొండ నియోజకవర్గం పాలసముద్రం వద్ద శ్రీసత్యసాయి జిల్లా న్యాయవాదులు పాల్గొని లోకేష్ కు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా పలు సమస్యలను లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు. వారి సమస్యలపై లోకేష్ సానుకూలంగా స్పందిస్తూ టిడిపి అధికారంలోకి రాగానే న్యాయస్థానాలలో మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేయటం తో పాటు, న్యాయవాదులకు రాయితీపై ఇళ్ళ స్థలాలు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. హై కోర్టులో కప్పు కాఫీ దొరికే పరిస్థితి లేదని సాక్షాత్తు ఒక న్యాయమూర్తి తప్పు పట్టడం రాష్ట్రంలోని పరిస్థితికి దర్పణం పడుతుందన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక న్యాయవ్యవస్థ పై కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయవాదుల న్యాయమైన డిమాండ్ లు అన్నింటినీ పరిష్కరించనున్నట్లు చెప్పారు.

# ఉద్యోగ, ఉపాధ్యాయ పోరాటాలకు టిడిపి అండ

- నారా లోకేష్ వెల్లడి



ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేసే ఉద్యోగులు, భావిభారత పౌరులను తీర్చిదిద్దే ఉపాధ్యాయులు డిమాండ్ ల సాధన కోసం చేసే పోరాటానికి టిడిపి అండగా నిలుస్తుందని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హామీ ఇచ్చారు. యువగళం పాదయాత్రలో భాగంగా మంగళవారం పెనుగొండ నియోజకవర్గం గుమ్మయ్యగారి పల్లె విడిది కేంద్రం వద్ద సిపీఎస్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు లోకేష్ ను కలిసి సమస్యల గురించి విన్నవించారు. వారి సమస్యలపై లోకేష్ సానుకూలంగా స్పందించారు. టిడిపి అధికారంలోకి రాగానే ఉద్యోగులు, ఉపాధ్యాయులు పై కక్ష సాధింపు లు లేకుండా, వారి విధులు స్వేచ్ఛగా నిర్వహించుకునే వాతావరణం కల్పిస్తామని తెలిపారు. రాష్ట్ర విభజన అనంతరం ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ 43 శాతం ఫిట్ మెంట్ ఇచ్చిన ఘనత చంద్రబాబు నాయుడు దే నన్నారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు వేతనాలు సకాలంలో చెల్లించలేని దివాళాకోరు ప్రభుత్వం, వారికి రకరకాల సాకులతో వేధింపులకు గురిచేయటం దారుణమన్నారు. పాఠశాలల్లో ఉపాధ్యాయులకు పోలీసులను కాపలా పెట్టి వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారని పేర్కొన్నారు. మద్యం దుకాణాల వద్ద ఉపాధ్యాయులను కాపలా పెట్టిన నీచుడు జగన్ అని విమర్శించారు. టిడిపి అధికారంలోకి రాగానే ఉద్యోగ, ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్ లు అన్నింటినీ పరిష్కరిస్తామని వెల్లడించారు.

# కుటీర పరిశ్రమగా ఇటుక తయారీ

- నారా లోకేష్ వెల్లడి



టిడిపి అధికారంలోకి రాగానే ఇటుక తయారీని కుటీర పరిశ్రమగా గుర్తించి షెడ్ ల నిర్మాణానికి సబ్సిడీపై రుణాలు అందజేయటం జరుగుతుందని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హామీ ఇచ్చారు. యువగళం పాదయాత్రలో భాగంగా మంగళవారం పెనుగొండ నియోజకవర్గం మల్లాపల్లి గ్రామంలో ఇటుక తయారీదారులు లోకేష్ ను కలిసి సమస్యలపై విన్నవించారు. చెరువుకుంటలో ఉచితంగా మట్టి తోలుకోవటానికి అనుమతులు ఇవ్వాలని, ఇటుక బట్టీలకు అవసరమైన బొగ్గు నిమిత్తం కట్టెలు కొట్టుకునేందుకు అనుమతి ఇవ్వాలని, కార్పొరేషన్ ల నుంచి సబ్సిడీ రుణాలు అందజేయాలని వారు లోకేష్ కు విజ్ఞప్తి చేశారు. వారి సమస్యలపై లోకేష్ సానుకూలంగా స్పందిస్తూ నిర్మాణ రంగంలో కీలకంగా వున్న ఇటుకల తయారీ కార్మికులకు అవసరమైన సహాయ, సహకారాలు అందజేస్తామని హామీ ఇచ్చారు. ఇటుక తయారీకి అవసరమైన గ్రామీణ చెరువులలో మట్టి తవ్వుకోటానికి, కట్టెలు కొట్టుకునేందుకు ఉచితంగా అనుమతులు జారీ చేయనున్నట్లు వెల్లడించారు.

## ముఖ్య గమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజూ ఈ క్రింద మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించటం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, పై భాగంలో మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. వార్తలు పంపాల్సిన మెయిల్ ఐడి crnews.tdp@gmail.com

# లోకేష్ ... ప్రజాసేవకు ప్రతిరూపం

(మొదటిపేజి తరువాయి)

పరువును తన భుజస్కందాలపై వేసుకొని తెలుగునేల నలుచెరుగులా కలియ తిరుగుతున్న అలుపెరుగని శ్రామికుడు లోకేష్. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ శాసనమండలి సభ్యునిగా ఆరేళ్ల పదవీకాలం 29 వ తేదీతో ముగియనున్నది. ఈ సందర్భంగా లోకేష్ సాధించిన విజయాలతో మచ్చుకు కొన్ని అయినా చర్చించుకోవల్సిన అవశ్యకత ఎంతైనా వున్నది. 2017 వ సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కేబినెట్ లో మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన లోకేష్ మండలి సభ్యునిగా ఎన్నికయ్యారు. కేవలం రెండేళ్ళ వ్యవధిలోనే కేబినెట్ మంత్రిగా అభివృద్ధి కి కొత్త భాష్యం చెప్పారు. ఐటి, కమ్యూనికేషన్స్, ఎలక్ట్రానిక్స్, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి వంటి కీలక శాఖలు సమర్థంగా నిర్వహించి అందరి ప్రశంసలు పొందారు. మంత్రిగా బాధ్యతలు చేపట్టిన రెండవ సంవత్సరమే సెల్ ఫోన్ ల తయారీలో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపారు. ఐటి రంగాన్ని కొత్త పుంతలు తొక్కించారు. గ్రామీణ ప్రాంతాలలో పేదరిక నిర్మూలనా పథకాలను ప్రత్యేక శ్రద్ధతో అమలు చేసి పంచాయతీలలో ప్రగతి కాంతులు విస్తరింప చేశారు. గ్రామీణ నీటి సరఫరా లో స్వచ్ఛతా ప్రమాణాలు నెలకొల్పటం ద్వారా పల్లెవాసుల ఆరోగ్యానికి అత్యధిక ప్రాధాన్యతనిచ్చారు. గ్రామీణ రహదారులను కాంక్రీటు తో నిర్మించటం ద్వారా మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేశారు. ప్రధానంగా సురక్షిత త్రాగునీటి పథకాలకు అత్యధిక ప్రాధాన్యత నిచ్చారు. అందుకోసం రాష్ట్ర వ్యాప్తంగా 103 మదర్ యూనిట్ లు, 2,655 డిస్పెన్సింగ్ యూనిట్ లు ఏర్పాటు చేశారు. వాటర్ హెడ్ ట్యాంకులను ఆరు దశల్లో పరిశుభ్రం చేసే విధంగా జర్మన్ సాంకేతిక పరిజ్ఞానం తో కూడిన వాహనాలను వినియోగించారు. వాటర్ గ్రిడ్, స్వచ్ఛ ధార వంటి పథకాలను పారదర్శకంగా అమలు జరిపారు. త్రాగునీటి సమస్యలు ఓకే ఒక్క ఫోన్ కాల్ తో పరిష్కారం అయ్యే విధంగా టోల్ ఫ్రీ నంబరుతో జలవాణి, కిసాన్ రాజా కార్యక్రమాలు అమలు జరిపారు.

అదేవిధంగా పల్లెసీమలు ఎప్పుడూ పచ్చగా వుండి కాలుష్యం దరిచేరనీయ కుండా చేసేందుకు లోకేష్ మంత్రిగా ప్రత్యేక శ్రద్ధ కనబరిచారు. మియావాకి పద్ధతిలో 12,918 గ్రామాలలో పల్లె వనాలు పెంచటం ద్వారా వాటిని హరితమయం చేశారు. గ్రామాలలో విద్యుత్ ను పొదుపు చేయటంతో పాటు వెలుగులు విరజిమ్మే విధంగా చంద్రకాంతి పథకం ద్వారా ఎల్ ఈ డి బల్బులను పెద్ద సంఖ్యలో ఏర్పాటు చేశారు. గ్రామాలలో భూగర్భ నీటి పారుదల పథకాలకు పెద్దపీట వేశారు. పారిశుధ్యం మెరుగు పరచేందుకు ప్రత్యేక శ్రద్ధ కనబరిచారు. పంచాయతీలలో చెత్త నుంచి సంపద సృష్టించే విధంగా పథకాలను అమలు జరిపారు.

పంచాయతీ రాజ్ శాఖ మంత్రిగా 22,283 కిలోమీటర్ల పొడవున సిటి రోడ్లను మెరుగు పరచి దేశంలోనే సరికొత్త రికార్డు సృష్టించారు. మరో 4,286 కిలోమీటర్ల పొడవున నూతన రహదారుల నిర్మాణాన్ని చేపట్టారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనపై ప్రత్యేక శ్రద్ధ కనబరిచారు. విద్యావంతులైన యువత కు ఆధునిక అవసరాలకు తగిన విధంగా నైపుణ్య శిక్షణ ఇప్పించారు. ఉద్యోగం లభించే వరకు వారందరికీ నిరుద్యోగ భృతి అందజేశారు. యువనేస్తం పథకం ద్వారా దాదాపు 5 లక్షలమంది ఉద్యోగాలు కల్పించారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం సమర్థంగా అమలు జరిపారు. గ్రామీణ ప్రాంతాలలో పనులు కల్పించటం ద్వారా వారి జీవన ప్రమాణాలు పెంపిందించారు. దేశవ్యాప్తంగా ఉపాధి హామీ పథకం అమలయిన మొదటి పది జిల్లాలలో 8 జిల్లాలు ఆంధ్రప్రదేశ్ లోనివే కావటం లోకేష్ సమర్థతను నిదర్శనం గా చెప్పవచ్చు. లోకేష్ మంత్రిగా వున్న సమయంలో రూ.10వేల కోట్లతో గ్రామీణ మౌలిక సదుపాయాలు అభివృద్ధి పరిచారు. చైనా లో జరిగిన ఎకనామిక్ ఫోరం సదస్సుకు లోకేష్ హాజరయ్యారు. దావోస్, అమెరికా లలో ఇన్వెస్ట్మెంట్ రోడ్ షో లు నిర్వహించారు. ముంబై, ఢిల్లీ, బెంగుళూరు, కోయంబత్తూరు, చెన్నై వంటి నగరాలలో పర్యటించి పెట్టుబడిదారులను ఆకర్షించారు. చంద్రబాబు పారదర్శక పాలన, లోకేష్ కృషి ఫలితంగా పలుకంపెనీలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు సంసిద్ధత వ్యక్తం చేశాయి. విశాఖ, అమరావతి, తిరుపతి లలో ఐటి క్లస్టర్ లను ఏర్పాటు కు శ్రీకారం చుట్టారు. విశాఖలో ఐటి సెజ్ ఏర్పాటు చేసి ఒకేరోజు 21 కంపెనీలను ప్రారంభించటం అప్పట్లో ఒక చరిత్ర. లోకేష్ మంత్రిగా వున్న సమయంలో కేంద్రప్రభుత్వం ప్రకటించిన ర్యాంకింగ్ లలో ఏపి ఇన్నోవేషన్ వ్యాలీ లీడర్ గా నిలిచింది.

మంత్రిగా పదవీ కాలం పూర్తయి ప్రభుత్వం మారినప్పటికీ లోకేష్ తాను నమ్మిన బాట వీడలేదు. నియంతృత్వ పోకడలతో వున్న ప్రభుత్వంపై ప్రజాస్వామిక పోరాటం జరుపుతున్నారు. అమరావతి రాజధానిని మూడు ముక్కలు చేస్తూ బిల్లు పెట్టిన సందర్భంలో అధికార పార్టీ సభ్యులను ధీటుగా ఎదుర్కొని సమాధానం చెప్పిన ధీశాలి. తన పై ప్రత్యర్థులు చేసే విమర్శలకు పని తీరులోనే సమాధానం చెబుతున్నారు. ప్రస్తుతం యువగళం పేరుతో లోకేష్ జరుపుతున్న పాదయాత్ర రాష్ట్రంలో రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తోంది. ప్రభుత్వం అధికార దుర్వినియోగం తో అణచి వేసే ప్రయత్నం చేస్తున్నా ఏమాత్రం వెరవకుండా ముందుకు సాగిపోతుండటం టిడిపి శ్రేణులకు మరింత ఉత్సాహాన్ని ఇస్తుంది. తెలుగుదేశం పార్టీ ప్రతిష్టను లోకేష్ మరో శిఖరానికి చేర్చడంలో సఫలీకృతులయ్యారు. లోకేష్ మళ్లీ చట్టసభలో అడుగుపెట్టే శుభగడియ కోసం రాష్ట్ర ప్రజానీకం ఎదురుచూస్తోంది.

చైతన్యరథం

https://www.telugudesam.org/

ప్రజా సమస్యలను పరిష్కరించాడానికి దృష్టి సారించకుండా ఆదివాసీలకు భంగం కలిగించే విధంగా వైసీపీ ప్రభుత్వం వ్యవహరిస్తుంది. గిరిజన ఎమ్మెల్యేలు తీర్మానం సమయంలో అభ్యంతరం తెలపకపోవడం దుర్మార్గం. - కిడారి శ్రావణ్ కుమార్, మాజీ మంత్రి



## గిరిజనుల అభివృద్ధి, సంక్షేమం పట్టని ప్రభుత్వం: కిడారి



అరకు నియోజకవర్గం హుకుంపేట మండలం అండీభ పంచాయతీ అండీభ భీమవరం పంచాయతీ మద్దిపుట్, సుకురు పంచాయతీ బరిసింగి గ్రామంలో మండల ప్రధాన కార్యదర్శి సూర్యకాంతం, స్థానిక సర్పంచ్ తామర్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ కార్యక్రమంలో అరకు నియోజకవర్గ ఇంచార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు ఈ సందర్భంగా గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు అనంతరం మాజీ మంత్రి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రం వైసీపీ జగన్ ప్రభుత్వం గిరిజన ప్రాంతం ప్రజా సమస్యలు అభివృద్ధి సంక్షేమం గాలికి వదిలేసి గిరిజన ప్రాంతంలో అభివృద్ధి కుంటుపడిందని గత తెలుగుదేశం పార్టీ హయాంలోనే గిరిజనులకు అభివృద్ధి సంక్షేమం అందించిన ఘనత టీడీపీదేనని వైసీపీ ప్రభుత్వం గెలిచి నాలుగు సంవత్సరాలు గడిచిన ఎక్కడ వేసిన గొంగళి అనే చందంగా పరిస్థితి ఏర్పడిందని రాబోయే ఎన్నికలో తెలుగుదేశం పార్టీ చంద్రబాబు నాయుడు గెలుపుకు ప్రజలు కోరుకుంటూన్నారని అన్నారు బోయ వాల్మీకి కులస్తులను ఎస్టీ జాబితాలో చేరుస్తూ శాసన సభలో ముఖ్యమంత్రి ఎమ్మెల్యేలు తీర్మానం చేయడం దుర్మార్గమని ప్రజా సమస్యలను పరిష్కరించాడానికి దృష్టి సరించకుండా ఆదివాసులకు భంగం కలిగించే విధంగా రాష్ట్ర వైసీపీ ప్రభుత్వం వ్యవహరిస్తున్నారాని గిరిజన ఎమ్మెల్యేలు తీర్మానం సమయంలో అభ్యంతరం తెలపకపోవడం చాలా దుర్మార్గమని తక్షణమే తీర్మానం వెనక్కి ఉపశమహరించుకోవాలని మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి శ్రావణ్ కుమార్ వెంట ఎంపిటిసి కొమ్మ రమ స్టేట్ ఎస్టీ సెల్ కార్యదర్శి సుబ్బారావు సర్పంచులు వెంకట రమణ రాజు, క్రిష్ణరావు, బొంజన్న దొర వైస్ సర్పంచులు రాజారావు, భీమరాజు మాజీ సర్పంచ్ వాసుదేవ్ మహిళ అధ్యక్షురాలు సత్యవతి మాజీ పిఏసిఎస్ డైరెక్టర్ కర్రిబాబు టీడీపీ నాయకులు మురళి స్వామి, కొండబాబు తదితరులున్నారు.

## బాపట్లలో ఇంటింటికి తెలుగుదేశం



బాపట్ల నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి తెలుగుదేశం పార్టీని చేరువ చేయడమే లక్ష్యంగా బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జ్ శ్రీ వేగేశన నరేంద్ర వర్మ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇంటింటికి తెలుగుదేశం, మీ మాట - నా బాట కార్యక్రమం లో భాగంగా నేడు కర్లపాలెం మండలం లోని పేరలి గ్రామంలో బక్కావారిపాలెం లో నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ విధానాలను వివరిస్తూ మహిళలకు ప్రాధాన్యత ను ఇస్తూ వారికి చీర,నిత్యావసర వస్తువులు తెచ్చుకునే సంచి, తన గురుంచి తెలియజేసే కరపత్రాన్ని అందజేసి ఆశీర్వదించమని కోరారు. ఈ సందర్భంగా మీడియాతో నరేంద్ర వర్మ మాట్లాడుతూ బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జ్ గా రాబోయే ఎన్నికల్లో పోటీ చేస్తున్న నేను మీ ఆశీస్సులు కోరుతూ మీ ముందుకు వచ్చాను. నన్ను మీ కుటుంబ సభ్యుడిలా భావించి అవకాశం ఇవ్వండి..అవినీతికి తావులేని పారదర్శక పాలన అందిస్తాను.మనందరం కలిసికట్టుగా బాపట్ల ను అభివృద్ధి చేసుకొందాం. పెరలి గ్రామం అంటే తెలుగుదేశం అడ్డాగా చేసుకునేలా ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా కృషి చేయాలి. మొదటి నుండి దళితులకు అండగా నిలిచిన పార్టీ తెలుగుదేశం పార్టీ.వైసీపీ ప్రభుత్వం లో దళితులకు చాలా అన్యాయం జరిగింది. వారికి రావాల్సిన చాలా సంక్షేమ పథకాలు నిలిపివేశారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే పెరలి గ్రామాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేసి అండగా నిలుస్తున్నామని నరేంద్ర వర్మ గారు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కర్లపాలెం మండల, పేరలి గ్రామ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# తెలుగుదేశం పేదల గుండెచప్పుడు: సతీష్ వేమన, మన్నవ





వాషింగ్టన్ డీసీ (అమెరికా): అమెరికాలోని వాషింగ్టన్ డీసీలో తెలుగుదేశం పార్టీ 41వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో తానా పూర్వాధ్యక్షులు సతీష్ వేమన, గుంటూరు మిర్చి యార్డ్ మాజీ ఛైర్మన్ మన్నవ సుబ్బారావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. జ్యోతి ప్రజ్వలన చేసి కేక్ కట్ చేశారు. సతీష్ వేమన మాట్లాడుతూ... 1982 మార్చి 29న స్వర్గీయ ఎన్టీఆర్ గారి చేతుల మీదుగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించింది. నాలుగు వసంతాలు పూర్తిచేసుకుంది. పార్టీని స్థాపించి 9 నెలల్లోనే తెలుగు బావుటాను ఎగురవేసిన యుగపురుషుడు ఎన్టీఆర్. సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు అని నినదిస్తూ పేదల జీవితాలకు పెన్నిధిగా, అన్నదాతలకు ఆశాదీపంగా, ఆడపడుచులకు అన్నగా, బడుగుల సంక్షేమానికి వినూత్న పథకాలెన్నో తెచ్చారు. ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు ప్రవాసాంధ్రులు అండగా ఉంటామని తెలిపారు. తెలుగుదేశం గెలిచింది 4 శాసనమండలి స్థానాలు అయినప్పటికీ రాష్ట్ర రాజకీయాలను బాగా ప్రాభావితం చేశాయి. తెలుగుదేశం పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం బాగా పెరిగింది. అధికార పార్టీకి, ప్రభుత్వ అధికారులకు ఇదొక హెచ్చరిక అని అన్నారు. మన్నవ సుబ్బారావు మాట్లాడుతూ.. ప్రాంతీయ పార్టీగా ఆవిర్భవించిన తెలుగుదేశం జాతీయ రాజకీయాలను ప్రాభావితం చేసింది. తెలుగుజాతికి మార్గదర్శం చేసి, రాష్ట్ర ప్రగతికే సారథిగా, ప్రజారంజక పాలన చేసిన మహానాయకుడు ఎన్‌టీఆర్. తెలుగు జాతి ఔన్నత్యాన్ని, ఆత్మగౌరవాన్ని కాపాడారు. దుష్ట పాలనను అంతమొందించారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో నేటి దుష్టపాలనను తరిమికొట్టాల్సిన అవసరం ఉంది. ఇదే ఆయనకు నిజమైన నివాళి. శాసనమండలి ఎన్నికల్లో విజయం తెలుగుదేశం పార్టీకి కీలక మలుపు అని అన్నారు. లోకేష్ యువగళం పాదయాత్రతో జగన్ రెడ్డి వెన్నులో వణుకు మొదలైందన్నారు. భాను మాగులూరి మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం ఒక సంచలనం. ఎన్టీఆర్ తపన, ఆశయం, ఆవేశం నుంచి పార్టీ ఆవిర్భించింది. తెలుగుదేశం పార్టీ భారతదేశంలోనే ఎవరికీ సాధ్యం కాని విజయాలు సాధించింది. వాషింగ్టన్ ఎన్ఆర్ఐ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సుధీర్ కొమ్మి, యాష్ బొద్దులూరి, జానకిరామ్ భోగినేని తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కార్తీక్ కోమటి, జీడబ్ల్యూటీసీఎస్ అధ్యక్షలు కృష్ణ లాం, రమేష్ గుత్తా, సత్య సూరపనేని, శ్రీనాథ్ రావుల, రాము జక్కంపూడి, రమాకాంత్ కోయ, రవి అడుసుమిల్లి, చంద్ర మాలావతు, సుశాంత్ మన్నే, విజయ్, ప్రదీప్ గుత్తా, హనుమాన్ యంపరాల, కిషోర్ కంచర్ల, ప్రసాద్, వట్టికూటి, సాయి బొల్లినేని, రామకృష్ణ ఇంటూరి తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/



ఒకప్పుడు దేశం మొత్తానికి బియ్యాన్ని ఎగుమతి చేసిన ఆంధ్రప్రదేశ్ ఇప్పుడు జగన్ రెడ్డి హయాంలో గంజాయి, మాదక ద్రవ్యాల రవాణాకు నిలయంగా మారింది.

– గన్ని వీరాంజనేయులు

# వేల్పూరులో ఎడ్ల బల ప్రదర్శన





పల్నాడు జిల్లాలోని పెదకూరపాడు నియోజక వర్గంలోని వేల్పూరు గ్రామంలో వట్టికుంట శేషగిరిరావు ఆధ్వర్యంలో జరుగుతున్న "ఎడ్ల పందెములు" మరియు "ఎడ్ల బల ప్రదర్శన లో" పాల్గొన్న మాజీ మంత్రివర్యులు తెలుగుదేశం పార్టీ నాయకులు కన్నా లక్ష్మీనారాయణ, రాష్ట్ర నాయకులు అడపా నాగేంద్ర, తాళ్ల వెంకటేష్ యాదవ్, సైదా, వేల్పూరు గ్రామ సర్పంచ్ గంగారావు తెలుగుదేశం సీనియర్ నాయకులు కాంధ్రు కాశయ్య, భాషా, మన్యం శ్రీనివాసరావు, వేపూరు వెంకటేశ్వరరావు, కొట్టూరు కొండలరావు, పొన్నెకంటి వల్లభ రావు, పొన్నికంటి శ్రీనివాసరావు, శివయ్య, విశ్వేశ్వరరావు, కర్ణ అమర సైదారావు, గంధం కోటేశ్వరరావు, పెండ్యాల శ్రీనివాస్, జిల్లా నాయకులు, పెదకూరపాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## "యలమంచిలి భానుప్రసాద్ ఫౌండేషన్" సేవా కార్యక్రమాలు



స్వర్గీయ నందమూరి తారకరామారావు శతజయంతోత్సవం కార్యక్రమంలో భాగంగా మంగళవారం ."యలమంచిలి భానుప్రసాద్ ఫౌండేషన్" ద్వారా ఎన్టీఆర్ చౌరస్తా లోగల ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలతో అలంకరించటమైనది. తదుపరి వనస్థలిపురం ఏరియా ప్రభుత్వ వైద్యశాల నందు గర్భిణీ స్త్రీలకు, ఇతర రోగులకు పళ్ళను పంచటమైనది. యలమంచిలి భానుప్రసాద్ పౌండేషన్ నుంచి హరిద్వార్ లో సర్వజనని దుర్గామాత ఆలయం నిర్మాణానికి యాభైవేల రూపాయలు ప్రదానం చేయటమైనది. ఈ సందర్భంగా యలమంచిలి భానుప్రసాద్ ఫౌండేషన్ ఛైర్మన్ భాను ప్రసాద్ ని అభినందించటమైనది. ఈ కార్యక్రమలో యలమంచిలి భానుప్రసాద్, కర్నాటి కృష్ణమూర్తి, కర్నాటి అనిల్, బాలాజీనాథ్, నూతి శ్రీనివాస్, మేకా సుధాకర్, ఉప్పలపాటి బాబు,నల్లూరి శ్రీనివాస్, గోవర్ధన్, ముప్వా సతీష్ , కర్నాటి ప్రసాద్, బోల్ల శ్రీకాంత్, రావి రవి, నరసయ్య, బోడపాటి అశోక్, రామాంజనేయులు, బీఎస్ నారాయణ, హర్షవర్ధన్, ఆంజనేయులు, వెంకటరావు, వెంపటి నరసింహారావు, రాజు యాదవ్ . ఎన్టీఆర్ అభిమానులు, శ్రేయోభిలాషులు, మిత్రులు పాల్గొని జయప్రదం చేయటమైనది.

# రాష్ట్రంలో విచ్చలవిడిగా గంజాయి వాడకం

దేశంలో భక్తికి ప్రతీకగా నిలిచే తిరుమల పవిత్రత నేడు ప్రమాదంలో పడింది. ధూమపానం కూడా అనుమతిలేని పుణ్యస్థలంలో నేడు గంజాయి మరియు డ్రగ్స్ ట్రాఫికింగ్ విపరీతంగా పెరిగిపోయింది. టీటీడీ కాంట్రాక్టు కార్మికుడి నుంచి గంజాయి స్వాధీనం చేసుకోవడం డ్రగ్స్ రాష్ట్రంలో ఏరకంగా విలయ తాండవం చేస్తుందో ఓ ఉదాహరణ. ఒకప్పుడు దేశం మొత్తానికి బియ్యాన్ని ఎగుమతి చేసిన ఆంధ్రప్రదేశ్ ఇప్పుడు జగన్ రెడ్డి హయాంలో గంజాయి, మాదక ద్రవ్యాల రవాణాకు నిలయంగా మారింది. రాష్ట్రంలో డ్రగ్స్ వాడకానికి నిరుద్యోగమే ప్రధాన కారణం పని లేని యువత, భవిష్యత్తుపై ఆశలు కోల్పోయి డ్రగ్స్, మద్యానికి బానిసలై చివరకు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు అంటూ ఈరోజు భీమడోలు క్యాంపు కార్యాలయంలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో రాష్ట్ర భవిష్యత్తుపై ఏలూరు జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు ఆందోళన వ్యక్తం చేశారు. గన్ని మాట్లాడుతూ దేశంలో భక్తికి ప్రతీకగా నిలిచే తిరుమల పవిత్రత నేడు ప్రమా దంలో పడింది. ధూమపానం కూడా అనుమతిలేని పుణ్యస్థలంలో నేడు గంజాయి మరియు డ్రగ్స్ ట్రాఫికింగ్ విపరీతంగా పెరిగిపోయింది. టీటీడీ కాంట్రాక్టు కార్మికుడి నుంచి గంజాయి స్వాధీనం చేసుకుని మొత్తం 11 మంది స్మగ్లర్లను వైఎస్ఆర్ జిల్లా పోలీసులు అరెస్టు చేశారు. వైసిపి పాలనలో వెంకటేశ్వర స్వామి కొలువై ఉన్న పవిత్రమైన ప్రదేశం మందుబాబులకు నిలయంగా మారింది. ఇది ప్రభుత్వం సిగ్గుతో తలదించుకోవాల్సిన విషయం. ఈ సంఘటనలు భక్తుల మనోభావాలను దెబ్బతీస్తున్నాయి. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో ప్రకారం రాష్ట్రంలో డ్రగ్స్ దుర్వినియోగం కారణంగా ఆత్మహత్యలు 2018లో 196 నుంచి 2021లో 571కి పెరిగాయి. నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో వార్షిక నివేదిక ప్రకారం గంజాయి రవాణాలో ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో ఉంది. దేశంలో పట్టుబడిన 7.5 లక్షల కిలోల గంజాయిలో 2021 ' ఒక్క ఆంధ్రప్రదేశ్ నుంచే 26% పట్టుబడ్డాయని ఎన్సీబీ నివేదికలో పేర్కొంది.' నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో వార్షిక నివేదికల ప్రకారం గంజాయి స్వాధీనం పరిమాణం 2018లో టీడీపీ ప్రభుత్వ హయాంలో 6,600 కేజీలు ఉండగా, వైఎస్సార్సీపీ హయాంలో 2019లో 70,200 కేజీలకు, 2020లో 97,800 కేజీలకు, 2021లో 2,00,600 కేజీలకు పెరిగింది. గుజరాత్లోని ముద్రా పోర్ట్ లో పట్టుబడిన హెరాయిన్ సరుకులు వాస్తవానికి ఆంధ్రప్రదేశ్ లో డెలివరీ కావాల్సి ఉంది. ఆంధ్రా-తెలంగాణ సరిహద్దు వద్ద పట్టుబడిన గంజాయి, మాదకద్రవ్యాల రవాణాలో, అధికార పార్టీ నేతలు, వారి సహచరుల హస్తం కూడా ఉందన్న అనుమానాలు ఉన్నాయన్నారు.

## వైసిపి నేతల బెదిరింపులపై ఫిర్యాదు



తనను చంపుతానని ఎమ్మెల్యే కైలె అనిల్ కుమార్ అనుచరులు బెదిరిస్తున్నారని జిల్లా కలెక్టర్ కు, ఎస్పి కి పామర్రు టీడీపి ఇంచార్జ్ వర్ల కుమార్ రాజా ఫిర్యాదు చేసారు. పామర్రు నియోజకవర్గంలో లోపించిన శాంతి భద్రతలను పరిరక్షించాలని కోరుతూ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ వర్ల కుమార్ రాజా జిల్లా ఎస్పీ జాషువాను కోరారు. అడ్డాడ గ్రామంలో ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ అనుచరులు గ్రామ చెరువులో మట్టిని అక్రమంగా దోచుకునేందుకు దేవత విగ్రహాన్ని సైతం పక్కకు తొలగించారని ఆరోపించారు. దేవత విగ్రహం విషయంలో అపచారానికి పాల్పడటం, అక్రమంగా మట్టిని కాజేయడాన్ని ప్రశ్నించినందుకు తమను చంపేస్తామంటూ ఎమ్మెల్యే అనుచరులు వీడియో మెసేజ్ లు పెట్టి బెదిరిస్తున్నారన్నారు. ప్రజాస్వామ్య విలువలను అపహాస్యం చేస్తున్న ఎమ్మెల్యే అనుచరుల ఆగడాలను అరికట్టాలని, చెరువు తవ్వకం బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



## ఇది ఆంధ్రుల విజయం హోర్డింగ్ ఆవిష్కరణ

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయకేతనం ఎగురవేసిన నేపథ్యంలో పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ఇది ఆంధ్రుల విజయంగా అభివర్ణించిన నేపథ్యంలో విజయవాడ పశ్చిమ నియోజకవర్గం 53వ డివిజన్, జెండా చెట్టు సెంటర్ వద్ద "ఇది ఆంధ్రుల విజయం" హోర్డింగ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మైనారిటీ నాయకులు ఎమ్ ఎస్ బేగ్ మాట్లాడుతూ... జగన్ రెడ్డి మోసపూరిత హామీలను నమ్మి మోసపోయిన రాష్ట్ర యువత తమ ఓటుతో జగన్ పాలనకు పోటీ చేసిన ప్రతి చోటా ఓడించారని, రేపు ఎన్నికలు ఎప్పుడు జరిగినా వైసిపి ఓటమి తథ్యమని అని అన్నారు. రాష్ట్ర కార్యదర్శి శ్రీ పెందుర్తి శ్రీనివాస్ మాట్లాడుతూ.. రాజధాని పేరుతో మూడు ప్రాంతాల్లో విద్వేషాలు రెచ్చగొట్టినా విజ్ఞులైన ప్రజలు రాష్ట్ర అభివృద్ధిని ఆకాంక్షిస్తూ చంద్రబాబు నాయుడు గారి నాయకత్వాన్ని బలపర్చుతూ తెలుగుదేశం పార్టీకి పట్టం కట్టారని, ఈ విజయంతో చంద్రబాబు నాయుడు స్కోర్ 108/175 నాటౌట్ గా నిలిచారని, ఎంపీ శ్రీ కేశినేని నాని గారి నాయకత్వంలో నియోజకవర్గ శ్రేణుల సమిష్టి కృషితో 109 వ నియోజకవర్గంగా పశ్చిమ నియోజకవర్గం టిడిపి విజయాన్ని సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేస్తూ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా టిడిపి అన్ స్టాపబుల్ అని శ్రీనివాస్ అన్నారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి
crnews.tdp@gmail.com

అమరావతి

చైతన్యరథం

https://www.telugudesam.org/



హిందువులు అత్యంత పవిత్రంగా భావించే తిరుమల తిరుపతి దేవస్థానం ఆవరణలోనే గంజాయి అమ్మకాలు జరుగుతున్నాయంటే రాష్ట్రంలో పాలన ఏ విధంగా వుందో అర్థం చేసుకోవచ్చు.

- గద్దె రామమోహన్, ఎమ్మెల్యే

## బహుముఖ ప్రజ్ఞాశాలి ఎన్టీఆర్: కన్నా లక్ష్మీనారాయణ



పల్నాడు జిల్లా అచ్చంపేట మండలం వేల్పూరులో ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకుని వట్టికుంట ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి ఎడ్ల బండ లాగుడు పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి, టీడీపీ నేత కన్నా లక్ష్మీనారాయణ పాల్గొని రైతులతో కలిసి పోటీలు తిలకించారు. పోటీల్లో గెలుపొందిన ఎడ్ల జతకు బహుమతులు అందజేశారు. అనంతరం కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల్లో పాలుపంచుకోవడం ఆనందంగా ఉందని. సినీ, రాజకీయ రంగాల్లో ఎన్టీఆర్ చెరగని ముద్ర వేశారని, నటుడిగానే కాకుండా దర్శకుడిగా, నిర్మాతగా, స్టూడియో అధినేతగా, రాజకీయ వేత్తగా, ముఖ్యమంత్రిగా ఎవరికి సాధ్యం కాని రికార్డులను సృష్టించిన బహుముఖ ప్రజ్ఞాశాలిఎన్టీఆర్ అని లక్ష్మీనారాయణ వ్యాఖ్యానించారు. అటువంటి మహనీయుడిని స్మరించుకుంటూ శతజయంతి ఉత్సవాలను వట్టికుంట ఛారిటబుల్ ట్రస్ట్ నిర్వహించడం అభినందనీయమన్నారు.

## నియోజకవర్గ ఆత్మీయ సమావేశం



తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఆత్మీయ సమావేశం ఎంపీ శ్రీ కేశినేని శ్రీనివాస (నాని ) ఆదేశాలతో విజయవాడ పశ్చిమ నియోజకవర్గం కార్యాలయం నందు జిల్లా కార్యాలయ కార్యదర్శి శ్రీ సాలిపల్లి రాధాకృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర కార్యదర్శి శ్రీ పెందుర్తి శ్రీనివాస్, మైనారిటీ నాయకులు శ్రీ ఎమ్ ఎస్ బేగ్, జిల్లా అధికార ప్రతినిధి బెవర సాయి సుధాకర్, మాజీ కార్పొరేటర్ సుకాశి సరిత, యెదుపాటి రామయ్య, జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షుడు సోలంకి రాజు, వాణిజ్య విభాగం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ధనేకుల వెంకట సుబ్బారావు, బి.సి సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బూర కనకారావు, జిల్లా ఐటిడిపి అధ్యక్షుడు అద్దేపల్లి శివ, కార్యదర్శి నబిరి మహేష్, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి షేక్ గాలిబ్ సాహెబ్, యస్.సి సెల్ రాష్ట్ర కార్యదర్శి శిరంశెట్టి నాగేంద్ర, మైనారిటీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి సయ్యద్ కరిముల్లా అతిథులుగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి పెందుర్తి శ్రీనివాస్ మాట్లాడుతూ... తెదేపా 41వ ఆవిర్భావ దినోత్సవం ఎన్టీఆర్ జెండా పండుగ ప్రతి డివిజన్ నందు నిర్వహించాలని నాయకులను కోరారు.

## త్రాగునీటి సమస్య పరిష్కారానికి నిధుల కేటాయింపు



మైలవరం నియోజకవర్గ ప్రజల త్రాగునీటి సమస్య పరిష్కారం కొరకు 47 లక్షల 50 వేల రూపాయల నిధులను విజయవాడ ఎంపీ కేశినేని శ్రీనివాస్ కేటాయించారు. కొండపల్లి మునిసిపాలిటీ: 6వాటర్ ట్యాంకర్లు, మద్దులపర్వ, అన్నారావుపేట, బిలుకూరు, కొత్తూరు తాడేపల్లి, జక్కంపూడి, గొల్లపూడి, రాయనపాడు, మైలవరం, పొందుగల, పుల్లూరు, రెడ్డిగూడెం, కూనపరాజుపర్వ రంగాపురం గ్రామ పంచాయితీల ప్రజల త్రాగునీటి అవసరాల కొరకు వాటర్ ట్యాంకర్లను విజయవాడ పార్లమెంట్ సభ్యులు శ్రీ కేశినేని శ్రీనివాస్ (నాని) గారు తమ ఎంపి నిధుల నుండి మంజూరు చేసారు. అదే విధంగా తిరువూరు నియోజకవర్గ అభివృద్ధి, నియోజకవర్గ ప్రజల త్రాగునీటి సమస్య పరిష్కారం కొరకు 1 కోటి 60లక్షల రూపాయల నిధులను కేటాయించారు. పోలిశెట్టిపాడు రూ.45:00 లక్షలతో కమ్యూనిటీ హాల్ . చీమలపాడు రూ.20:00 లక్షలతో కమ్యూనిటీ హాల్ , 38 మంచినీటి ట్యాంకర్లను నియోజకవర్గ ప్రజల అవసరార్థం కేటాయించారు. గంపలగూడెం మండలం, ఎ.కొండూరు మండలం, విస్సన్నపేట మండలం తెల్లదేవరపల్లి, చంద్రుపట్ల, విస్సన్నపేట. వేమిరెడ్డిపల్లి గ్రామ పంచాయితీల ప్రజల త్రాగునీటి అవసరాల కొరకు వాటర్ ట్యాంకర్లను విజయవాడ పార్లమెంట్ సభ్యులు శ్రీ కేశినేని శ్రీనివాస్ (నాని) గారు తమ ఎంపి నిధుల నుండి మంజూరు చేసారు.

## ఆధ్యాత్మిక కేంద్రం తిరుపతిలో గంజాయి అమ్మకాలా?



రాష్ట్రంలో ఎప్పుడూ చూడని సంఘటనలు, వినకూడని విషయాలను వైఎస్. జగన్మోహన్రెడ్డి పాలనలో చూస్తున్నామని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు. సోమవారం ఉదయం 12వ డివిజన్ పరిధిలోని బందరురోడ్డులో సీలీస్ కంపెనీ పక్కన హయాత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలంలో పాదచారుల దాహార్తిని తీర్చడానికి ఈవిధంగా చలివేంద్రాలను ఏర్పాటు చేయడం అభినందనీమయన్నారు. వేసవి కాలంలో చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అనే సాంప్రదాయం వేల సంవత్సరాల నుంచి వస్తోందని, ఆ సాంప్రదాయాన్ని కొనసాగిస్తూ ఈ వేసవిలో కూడా చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఎమ్మెల్యే గద్దె రామోహన్ మాట్లాడుతూ వైఎస్. జగన్మోహన్రెడ్డి కుటుంబంలోని వ్యక్తి హత్యకు గురైతే ఇప్పటి వరకు హత్యకు పాల్పడిన వారిని పట్టుకోలేదంటే మన రాష్ట్రం ఏలాంటి పరిస్థితుల్లో ఉన్నామో ఊహించాలన్నారు. హిందువులు అత్యంత పవిత్రంగా భావించే తిరుమల తిరుపతి దేవస్థానం ఆవరణలోనే గంజాయి అమ్మకాలు జరుగుతున్నాయంటే రాష్ట్రంలో పాలన పరిస్థితిని అర్థం చేసుకోవచ్చునన్నారు.

### ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి
crnews.tdp@gmail.com



## దెబ్బతిన్న పంటల పరిశీలన

ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం పుల్లూరులో దెబ్బతిన్న మొక్కజొన్న పంటను టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ముఖ్యమంత్రికి లేదా ? గతంలో ఈ పంచాయతీలో కోట్ల రూపాయల అవినీతి జరిగింది పామాయిల్ తోటలకు పత్తికి రాశారు..! మామిడి, మాగాణి పత్తి చేలు అయ్యాయి ! . జగన్మోహన్ రెడ్డి మేము చెబుతుంటే నీకు వినపడటం లేదో అర్థం కావడం లేదో తెలియదు! మీ రైతు భరోసా కేంద్రాలు భోగస్. పత్తి ఖర్మ కాలిందని మొక్కజొన్న వేస్తే ఇదేం ఖర్మ. పుల్లరులో రెండు కోట్ల పంట నష్టం జరిగింది. ఎమ్మెల్యే, మంత్రులు రారు ! ఎవరికీ పట్టలేదని దేవినేని ఉమ విమర్శించారు.



జిల్లా టీడీపీ కార్యాలయంలో తాడికొండ నియోజకవర్గ తెలుగు యువత, విద్యార్థి విభాగం, ఐటీడిపి కమిటీ సభ్యులతో సమావేశమైన తర్వాత ఏప్రియల్ 2 నుండి 20 వ తారీకు వరకు తాడికొండ నియోజక వర్గంలో తెనాలి శ్రావణ్ కుమార్ చేపట్టిన సామాజిక న్యాయ చైతన్య పాదయాత్ర పోస్టర్ ను ఆవిష్కరించిన గుంటూరు జిల్లా టీడీపీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే, తాడికొండ నియోజక వర్గం టీడీపీ ఇంఛార్జి శ్రీ తెనాలి శ్రావణ్ కుమార్ గారు మరియు వివిధ హోదాలలో పనిచేస్తున్న టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## దళితులకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చింది తెలుగుదేశం పార్టీనే

రాబోయే ఎన్నికల్లో ఓట్లు దండుకొని మరోసారి మోసం చేయడానికి దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా వంటి అంశాలను తెరపైకి తెచ్చి, అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపడం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నికల జిమ్మిక్కులని టీడీపీ మంగళగిరి నియోజకవర్గ క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు యర్రగుంట్ల భాగ్యరావు విమర్శించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో చావు దెబ్బతినడంతో దళిత క్రైస్తవులను వశం చేసుకోవాలన్న తాపత్రయంతో వైసీపీ హైడ్రామా మొదలు పెట్టిందని విమర్శించారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/



ఎన్టీఆర్ యుగపురుషుడు... పేద ప్రజల జీవితాలలో వెలుగులు నింపాలనే ధ్యేయంతో పార్టీ పెట్టారు.. రాజకీయలలో గొప్ప మార్పులు తెచ్చారు.గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు అనేక మార్పులు తెచ్చిన పార్టీ తెలుగుదేశం పార్టీ. - యనమల రామకృష్ణుడు, మాజీ మంత్రి

## డాక్టర్ అచ్చన్న మృతిపై సిబిఐ విచారణ జరిపించాలి

### టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్



రాష్ట్రంలో దళితులకు రక్షణ లేకుండా పోతుందని, దేశంలో ఎక్కడ లేని విధంగా జగన్ ప్రభుత్వంలో దళితుల పైన ధమనకాండ కొనసాగుతుందని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ వ్యాఖ్యానించారు. దళితులపై సొంత పార్టీ నేతలే దాడులకు పాల్పడుతున్నా... సీఎం జగన్ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో చెప్పాలన్నారు. ఈ మేరకు నిర్వహించిన మీడియా సమావేశంలో సప్తగిరి ప్రసాద్ మాట్లాడుతూ.... రాష్ట్రంలో తాను స్వేచ్ఛగా తన నియోజకవర్గంలో పర్యటించే అనుకూల పరిస్థితులు లేవని స్వయంగా వైసీపీ ఎమ్మెల్యే ప్రకటించడాన్ని చూస్తే పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతుందన్నారు. సాక్షాత్తు ముఖ్యమంత్రి సొంత జిల్లా కడపలో పశుసంవర్ధక శాఖలో డిప్యూటీ డైరెక్టర్‌గా పనిచేస్తున్న అచ్చన్నఅనే దళిత డాక్టర్ గత 20 రోజుల క్రితం కనిపించకుండా పోయారు. అచ్చన్న కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవడం బాధాకరం. పోలీసులు సకాలంలో స్పందించి ఉంటే అచ్చన్న ప్రాణాలతో బతికే వాడని, దళిత డాక్టర్ని కిడ్నాప్ చేసి అత్యంత కిరాతకంగా చంపేయడం దారుణమన్నారు. తనను వేధిస్తున్నారు అని హత్యగావించబడ్డ అచ్చన్న ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన ఫలితం లేకుండా పోయిందన్నారు. ఈ హత్యలో పోలీసులు దర్యాప్తుపైన మాకు ఏమాత్రం విశ్వాసం లేదు. హత్యలో కేవలం పాత్రధారులు మాత్రం అరెస్ట్ చేశారు. హత్యలో పెద్దపెద్ద తలకాయలు. సీనియర్ అధికారుల పాత్ర కూడా ఉన్నట్లు తెలుస్తుంది. అచ్చన్న కనిపించకుండా పోవడంతో హైకోర్టులో దాఖలు చేసిన హేబియస్ కార్పస్ పిటీషన్‌లో పేర్లను కూడా విచారించాలి. అచ్చన్న కుటుంబ సభ్యులను ఆదుకొని వారికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి. అచ్చన్న కేసును తక్షణం సిబిఐకి అప్పగించాలని సప్తగిరి ప్రసాద్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జోరుగా సాగుతున్న కందుల ప్రజా చైతన్యయాత్ర



మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి ప్రజా చైతన్య పాదయాత్ర మూడవరోజ మండుటెండను సైతం లెక్కచేయకుండా కొనకనమిట్ల మండలంలోని వెలిగండ్ల, మంగాపురం, నాగరాజు కుంట గ్రామాలలో దిగ్విజయంగా సాగింది. ఈ సందర్భంగా నారాయణ రెడ్డి మాట్లాడుతూ మోసపు అబద్దాలతో గద్దెనెక్కిన వైసీపీ నాయకులు వెలిగొండ ప్రాజెక్టు మొన్న పెట్టిన బడ్జెట్లో కేవలం 100 కోట్లే కేటాయించారు అని ప్రాజెక్టు పూర్తి చేయడానికి 3500 కోట్లు అవసరమని ప్రజలను మభ్య పెట్టడానికి మరొకసారి మోసం చేయా లని చూస్తున్నారని అలాగే మార్కాపురం ప్రత్యేక జిల్లాకు కూడా మొండి చేయి చూపారని వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఒక ఛాన్స్ ఇస్తే ఒక ఓటుకు రెండు లాభాలు ఉంటాయని మొదటిది తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడిన రెండు సంవత్సరాలలోపు ప్రాజెక్ట్ పూర్తి చేసి నియోజకవర్గంలోని పొలాలకు వెలుగొండ జలాలను పారించడం రెండవది ఒక సంవత్సరంలోపు మార్కాపురం ప్రత్యేక జిల్లా చేయిస్తానని మాట ఇచ్చారు. చివరకు అత్యంత పవిత్రమైన తిరుమలలో వైసిపి నాయకులు ఏజెంట్లను ఏర్పాటు చేసి గంజాయి సరఫరా చేస్తున్నారని రాబోయే తెలుగుదేశం ప్రభుత్వంలో గంజాయి అమ్మకాన్ని పూర్తిగా నిర్మూలించి తిరుమల పవిత్రతను కాపాడుతామని తెలియజేశారు. ఈ పాదయాత్రలో నియోజకవర్గ బోల్ మేనేజ్మెంట్ ఇంచార్జ్ కందుల రామిరెడ్డి, తెలుగుదేశం నాయకులు, కార్య కర్తలు తెలుగు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని పాదయాత్రను విజయవంతం చేశారు.

## వైసిపికి రోజులు దగ్గర పడ్డాయి : కోటంరెడ్డి



శ్రీనివాస అగ్రహారంలో 35 ఏళ్లుగా నివాసం ఉంటున్న ప్రజలకు.ఇక్కడ తీస్తే, సాలుచింతలలో ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, వెంకటేశ్వరపురంలో ఇచ్చి వారిని ఇబ్బంది పెడితే ఉద్యమాలు చేస్తానని, దిక్కుమాలిన ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని నెల్లూరు సిటీ ఇంచార్జీ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి హెచ్చరించారు. ఇల్లు తొలగిస్తున్నారనీ కోటంరెడ్డి కి స్థానికులు సమాచారం ఇవ్వడంతో ఆయన హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని స్థానికులతో మాట్లాడారు. ఇల్లు తొలగించేందుకు వచ్చిన అధికారులతో మాట్లాడారు. సిటీ ఎమ్మెల్యే అనిల్ ఉద్దేశ పూర్వకంగానే ఇల్లు తొలగిస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో చెప్పినట్లే సాలు చింతలోనే వీరికి స్థలాలు ఇవ్వాలని కోటంరెడ్డి డిమాండ్ చేశారు. అనిల్ అవసరానికో అబద్ధం ఆడుతు ప్రజలను ఇబ్బంది పెడుతున్నారని మండిపడ్డారు.. దీంతో కమిషనర్ హరిత తో పాటు ఎస్పీ విజయారావ్ తో ఆయన ఫోన్‌లో మాట్లాడారు. జరుగుతున్న పరిస్థితిని, ప్రజల కష్టాలను వారి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన కమిషనర్.. అధికారులను వెనక్కి రప్పిస్తామని, ఆయన హామీ ఇచ్చారు. సాలు చింతలోనే వారికి ఇళ్ల స్థలాలు ఇచ్చేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. దీంతో స్థానికులు కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.

## పశుసంవర్ధక శాఖ డీడీ అచ్చన్న కుమారుడు డాక్టర్ క్లింటన్‌ని పరామర్శించిన టిడిపి నేతలు



కర్నూలుకి చెందిన పశు సంవర్ధక శాఖ డీడీ అచ్చన్న కడప జిల్లాలో విధులు నిర్వహిస్తూ గత వారంలో అనుమానస్పదంగా మృతి చెందడంతో 19 వ వార్డ్ లో రామచంద్ర మిషన్ ఎదురుగా ఉన్న అతని నివాసనికీ చేరి తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు నిజ నిర్ధారణ కమిటీ సభ్యులు రాష్ట్ర టీడీపీ నాయకులు కొండేపి శాసన సభ్యులు డా. డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి, యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు, పాణ్యం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే టీడీపీ ఇంచార్జి గౌరు చరిత రెడ్డి, ఆకిపోగు ప్రభాకం చనిపోయిన అచ్చెన్న కుమారుడు డాక్టర్ క్లింటన్ నీ పరామర్శించారు. తెలుగుదేశం పార్టీ మీకు అండగా ఉంటుంది అని వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పడం జరిగింది. వైసీపీ ప్రభుత్వంలో దళితులకు రక్షణ లేదు అని.గతంలో కూడా దళిత కులానికి చెందిన డాక్టర్ సుధాకర్ కూడా చనిపోవడం జరిగిందని మండిపడ్డారు.ఈ అనుమానస్పద మృతి లేదా హత్య? అనేది ఎలా జరిగిందో పోలీసు అధికారులు చర్యలు తీసుకొని, కారణం అయిన వారిని కఠినంగా శిక్షించాలని తెలుగుదేశం పార్టీ తరుపున డిమాండ్ చేయడం జరిగింది.

## ఎన్టీఆర్ యుగ పురుషుడు: యనమల



జిల్లా పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలు జిల్లా టిడిపి అధ్యక్షులు తెనాలి శ్రావణ్ కుమార్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. పొలిట్ బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు గుంటూరు జిల్లా అంగన్వాడీ డ్వాక్రా సాధికార కమిటీ కార్యవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం జరిపించారు. పొలిట్ బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు మాట్లాడుతూ ఎన్టీఆర్ యుగపురుషుడు... పేద ప్రజల జీవితాలలో వెలుగులు నింపాలనే ధ్యేయంతో పార్టీ పెట్టారు.. రాజకీయలలో గొప్ప మార్పులు తెచ్చారు.గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు అనేక మార్పులు తెచ్చిన పార్టీ తెలుగుదేశం పార్టీ. ఎన్టీఆర్ సారథ్యంలో జాతీయ రాజకీయాలను ప్రభావితం చేసింది తెలుగుదేశం పార్టీ. రాజకీయాలలో నిబద్ధత, నిజాయితీ ఒక్క తెలుగుదేశం పార్టీ లోనే వుంది. ఆనాడు ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన పథకాలే నేటికీ కొనసాగుతున్నాయి. జగన్ రెడ్డి రాష్ట్రంలో ఆదాయాన్నిచ్చే ఆర్థిక వనరులన్నీ దోచేస్తున్నారు. దీనివలన పేదవాడు ఇంకా పేదరికంలోకి వెళ్లిపోతున్నాడు. సమాజంలో వున్న సమస్యలను పరిష్కరించడానికే. పేదరికన్ని పోగొట్టడానికే తెలుగుదేశం పార్టీ పోరాడుతుంది. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే ఆర్థిక వనరులు కాపాడబడతాయి.ఎ సమాజంలో వున్న పేదరికం తొలగిపోతుంది. 2024లో తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి ప్రతి ఒక్కరు చేయూతనివ్వాలి... రాష్ట్రంలో వున్న దారిద్ర్యాన్ని పారద్రోలాలి.. జిల్లా టిడిపి అధ్యక్షులు తెనాలి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ రాజకీయ పార్టీ స్థాపించిన తొమ్మిది నెలలలోనే ముఖ్యమంత్రిగా అధికారంలోకి వచ్చిన ఏకైక వ్యక్తి ఎన్టీఆర్ అని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా తెలుగు వారికి గుర్తింపు తెచ్చిన మహానుభావుడు ఎన్టీఆర్ అని అన్నారు. మాజీ శాసనసభ్యులు వైవి ఆంజనేయులు మాట్లాడుతూ రాజకీయ పార్టీ స్థాపించిన అతి తక్కువ కాలంలోనే ముఖ్యమంత్రిగా అధికారంలోకి వచ్చి దేశ రాజకీయాలలోనే పెను మార్పులు తీసుకువచ్చారు. ఆయనకు కులం లేదు. మతం లేదు. పట్టుదలకూ. క్రమశిక్షణకు మారుపేరైన వ్యక్తి. తెలుగుజాతికీ, తెలుగుభాషకూ దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చారు. ముఖ్య అతిథిగా పొలిట్ బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు గారు, మాజీ శాసనసభ్యులు వైవి ఆంజనేయులు, పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర, జిల్లా ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శులు మన్నవ మోహన్ కృష్ణ, మద్దిరాల ఇమ్మానుయేల్, నగర పార్టీ అధ్యక్షుడు దేగల ప్రభాకర్ హాజరైనారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/



రాష్ట్రంలో ఇసుక దందా. మద్యం దందా. మట్టి దందా. విపరీతంగా పెరిగిపోయాయి. తిరుమలలో కూడా గంజాయి అమ్మకాలు చేశారంటే ఈ ప్రభుత్వం ఎంత దారుణంగా దిగజారిపోయిందని ప్రజలకుఅర్థం అయింది.
- మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి

# జగనాసుర రక్తచరిత్ర పుస్తకావిష్కరణ



రాజంపేట నియోజకవర్గ సుండుపల్లె మండలం కేంద్రమైన పార్టీ ఆఫీసులో లో జగనాసురా రక్తచరిత్ర అనే పుస్తకాలను మాజి ఎమ్మెల్సీ. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చంగాల్ రాయుడు పిలుపుమేరకు ఆవిష్కించారు. ఈ కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి తన సొంత బాబాయ్‌ని ఎవరు చంపారో తెలిసి కూడా చంద్ర బాబు నాయుడు మీద నెట్టడానికి ప్రయత్నించారు అందుకుగాను ఈ రోజు సుండుపల్లిలో మండలాధ్యక్షుడు కల్లేరెడ్డప్ప, క్లస్టర్ ఇంచార్జ్ తాతనేని శివకుమార్ నాయుడు. టీడిపి బీసీ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ గురిగింజ కుంట శివప్రసాద్ నాయుడు ప్రధాన కార్యదర్శి ప్రసాద్ రాజు. వాణిజ్య విభాగం దామోదర్ నాయుడు. నాగ సుబ్బయ్య సుండుపల్లె గ్రామ అధ్యక్షుడు తదితరులు పుస్తక ఆవిష్కరణలో పాల్గొన్నారు.

# టిడిపి సమన్వయ సమావేశం



తిరుపతి నియోజకవర్గ ఇన్చార్జ్ మన్నూరు సుగుణమ్మ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ సమన్వయ కమిటీ సమావేశం జరిగినది. ఈ సమావేశంలో 9వ వార్డ్ మాజీ డివిజన్ ప్రెసిడెంట్ స్వాతికి సంతాపం తెలపడమైనది. ఎమ్మెల్సీ ఎన్నిక విజయానికి కృషి చేసిన ప్రతి ఒక్క రాష్ట్ర జిల్లా నగర మహిళా విద్యార్థి క్లస్టర్స్ అందరికి అభినందనలు తెలిపారు.ఎమ్మెల్సీగా ఎన్నికైన పంచుమర్తి అనురాధకి శుభాకాంక్షలు తెలిపారు. 29న తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా తిరుపతి ముఖ్య నాయకులు, పార్టీ క్యాడర్ అందరూ ఆహ్వానం మేరకు అందరూ తప్పక హాజరు కావాలని. జనరల్ ఎమ్మెల్యే ఓటర్ వెరిఫికేషన్ జాబితా పరిశీలనలు త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. ఓటర్ హౌస్ మ్యాపింగ్ ఏప్రిల్ 15 వ తేదీ లోపు పూర్తి చేయాలనీ నిర్ణయం తీసుకోవడం జరిగినది. బాదుడే బాదుడు కార్యక్రమం మిగిలిన వార్డ్స్ లోను పూర్తి చేయాలనీ నిర్ణయం తీసుకోవడం జరిగినది. ఇదేం కర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమం కూడా త్వరితగతిన పూర్తి చేయాలని తీర్మానించడం జరిగింది.

# రాబోవు ఎన్నికల్లో చంద్రబాబు సీఎం కావడం తథ్యం

## రాయచోటి నియోజకవర్గ టీడిపి ఇంచార్జ్ ఆర్ రమేష్ కుమార్ రెడ్డి



రాబోవు 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారం రావడం ఖాయమని రాయచోటి నియోజకవర్గ టీడిపి ఇన్చార్జ్ ఆర్ రమేష్ కుమార్ రెడ్డి అన్నారు. మండలంలోని కల్పనాయుని చెరువు కస్పాలో హరిజనవాడ, గాలం గుండ్ల పల్లె .మూగిరెడ్డి గారి పల్లె . సోమవారం ఇదేం కర్మ మన రాష్ట్రానికి,రచ్చబండ కార్యక్రమాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఇసుక దందా. మద్యం దందా. మట్టి దందా. విపరీతంగా పెరిగిపోయనీ ఆయన ఆరోపించారు. తిరుమలలో కూడా గంజాయి అమ్మకాలు చేశారంటే ఈ ప్రభుత్వం ఎంత దారుణంగా దిగజారిపోయిందని ప్రజలకుఅర్థం అయిందన్నారు. భూములు ఆన్లైన్ చేయాలంటే వైసిపి కార్యకర్తలు చెబితే తప్ప పేదవానికి న్యాయం జరిగేటట్టు లేదని ఆయన అన్నారు. కాపాడవలసిన పోలీసుల వైసీపీ కార్యకర్తల వ్యవధిస్తున్నారని ఆయన అన్నారు. ఎక్కడ చూసినా భుదందలు వైసీపీ కార్యకర్తలు చేస్తుంటే అధికార పార్టీ ఏమాత్రం పట్టించుకోకపోవడం చాలా దుర్మార్గమని ఆయన అన్నారు. గ్రామాలలో పశువులు మేపుకునే దానికి కూడా సెంటు భూమి లేకుండా వైఎస్ఆర్పిపి కార్యకర్తలు నీసుకుంటున్నారని అన్నారు. మొన్న జరిగిన పట్టభద్రుల ఎన్నికల్లో ప్రజా వ్యతిరేకత ఉందనేది ఓటర్ రూపంలో తెలిపారన్నారు. భూకబ్జాలకు. ఇసుక మాఫియాలకు ఇసుక దోపిడీలకు. గంజాయి అమ్మకాలు ఆపగల శక్తి ఈ ప్రభుత్వానికి ఉందని ఆయన అన్నారు. ఏ పని చేయాలన్నా సీఎం నియమించిన వ్యక్తులే కావాల్సిన వారు వ్యక్తులనునియమించుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో .చెరసాల దిలీప్ యాదవ్. చంద్రమౌళి. కృష్ణ. రామచంద్ర .రామకృష్ణ గౌడ్. మహబూబ్ బాషా,తెలుగు యువత అధ్యక్షులు నాగభూషణం రెడ్డి .. చిట్టి రెడ్డి. సత్యనారాయణ.. సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# జీవో నంబరు 52ను రద్దు చేయాలని వినతి



ఎస్టీ జాబితాలోకి వాల్మీకి బోయా బెంతు కులాలను చేర్చరాదని జీవో నెంబర్ 52 ను వెంటనే రద్దు చేయాలని అసెంబ్లీలోని తీర్మానాన్ని ఉపసంహరించుకోవాలని కడప కలెక్టరేట్ ఎదుట నిరసన కార్యక్రమం తెలిపి డిఆర్ఓ గారికి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు కడప పార్లమెంట్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు మేదర రవికుమార్ ఎస్టీ సెల్ కార్యదర్శి రాము నాయక్ దర్బార్ నాయక్ లాలు నాయక్ పొద్దుటూరు ఎస్టీ సెల్ అధ్యక్షుడు శ్రీనివాసులు గోవిందు గురప్ప తదితరులు పాల్గొనడం జరిగింది.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి
crnews.tdp@gmail.com



శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం గోరంట్లలో జరుగుతున్న యువనాయకుడు నారా లోకేష్ బాబు యువగళం పాదయాత్రలో పాల్గొన్న టీడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస మూర్తి, అగలి జడ్పీటీసీ ఉమేష్,మరియు వేలాదిమంది మడకశిర నియోజకవర్గంలో ఉండే అన్నీ మండలంలోని టీడీపీ నాయకులు కార్యకర్తలు.



పెనుకొండ నియోజకవర్గం గోరంట్లలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర లో పాల్గొన్న శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి



ధర్మవరం నియోజకవర్గ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ ఆదేశాల మేరకు మంగళవారం ధర్మవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టి. ఎన్. ఎస్. ఎఫ్ . తెలుగుయువత. ఐ. టీ. డి. పి కమిటీ సభ్యులు పాత్రికేయ సమావేశం నిర్వహించారు.

## 'మాదక ద్రవ్యాలను అరికట్టడంలో విఫలం'

తిరుమల వేంకటేశ్వరస్వామి కొండపై మాదక ద్రవ్యాలను అరికట్టడంలో టీటీడీ అధికారులు విఫలమాయ్యరని టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి కాసాని మహేష్‌గౌడు ఆరోపించారు. సోమవారం కల్లూరు చెన్నమ్మ సర్కిల్‌లోని టీడీపీ కార్యాలయంలో ఆయన సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మహేష్‌గౌడు మాట్లాడుతూ దేశంలో ఎక్కడ గంజాయి. మాదకద్రవ్యాలు దొరికినా మూలాలు ఆంధ్రప్రదేశ్‌లోనే ఉంటున్నాయని అన్నారు. పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుమలలో వైసీపీ ప్రభుత్వం, టీడీడీ అధికారుల చేతకాని తనం వల్ల విచ్చలవిడిగా గంజాయి సరఫరా జరు గుతుందని, ఉపాధి లేక నిరుద్యోగ యువత మాదకద్రవ్యాలకు బానిసలు అవుతున్నారని తెలిపారు. ఆలయ పవిత్రతను అపవిత్రం చేశారని నైతికభాధ్యత వహించి వైవీ సుబ్బారెడ్డి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. తిరుమల కొండపై గంజాయిని అరికట్టాలని సూచించారు.

రాష్ట్రీయం

చైతన్యరథం

https://www.telugudesam.org/



నిర్మాణరంగంలో కీలకంగా ఉన్న ఇటుకల తయారీ కార్మికులకు అవసరమైన సహాయ, సహకారాలు అందజేస్తాం. ఇటుకల తయారీని కుటీర పరిశ్రమగా గుర్తించి షెడ్ల నిర్మాణానికి సబ్సిడీ రుణాలు అందిస్తాం.

- నారా లోకేశ్, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి

# టీడీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

తెలుగుదేశం పార్టీ 41వ ఆవిర్భావ వేడుకలు రాష్ట్రంలో ఘనంగా నిర్వహించనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా టిడిపి నేతలు అన్ని గ్రామాల్లో. పట్టణాలలో వివిధ కార్యక్రమాలు రూపొందించారు. ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు యువత, కార్యకర్తలు తరలిరావాలని పలువురు నేతలు పిలుపునిచ్చారు.

**రాయదుర్గంలో...**

టీడీపీ పార్టీ 41వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు విజయవంతం చేయాలని రాయదుర్గం పట్టణ టీడీపీ అధ్యక్షుడు పసుపులేటినాగరాజు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక టిడిపి కార్యాలయంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. బుధవారం ఉదయం 10 గంటలకు టీడీపీ కార్యాలయంలో ఘనంగా ఆవిర్భావ దినోత్సవం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో పలువురు మాజీ కౌన్సిలర్లు అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**పుంగనూరు నియోజకవర్గంలో...**

పుంగనూరు నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో బుధవారం టీడీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి చల్లా రామచంద్రారెడ్డి రొంపిచర్లలో మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఎన్టీఆర్ చిత్ర పటానికి నివాళి, పార్టీ జండా ఆవిష్కరణ తదితర కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.

**కోసిగిలో...**

కోసిగిలో రేపు అనగా బుధవారం ఉదయం 10 గంటలకు టీడీపీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం నిర్వహించనున్నట్లు టీడీపీ మండల అధ్యక్షుడు జ్ఞానేష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి మంత్రాలయం




టీడీపీ ఇంచార్జీ తిక్కారెడ్డి సోదరుడు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథిగా హాజవుతారని, టీడీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని పార్టీ జెండా ఆవిష్కరించడం జరుగుతుందన్నారు. కావున మండలంలోని అన్ని గ్రామాల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

**పెద్దకడబూరులో....**

పెద్దకడబూరు గ్రామంలో బుధవారం ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో టీడీపీ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించనున్నట్లు టీడీపీ మండల అధ్యక్షుడు బసలదొడ్డి ఈరన్న మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రాలయం టీడీపీ ఇంచార్జీ తిక్కారెడ్డి తనయుడు, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి దివాకర్ రెడ్డి, టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి హాజరవుతారని. కావున మండలంలోని అన్ని గ్రామాల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు.



**నేడు కుప్పం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రక్తదాన శిబిరం**

తెలుగుదేశం పార్టీ 41 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కుప్పం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ కార్యాలయ సిబ్బంది పేర్కొన్నారు. రక్తదాన శిబిరంలో నియోజకవర్గంలోని టీడీపీ నాయకులు, కార్యకర్తలు రక్తదానం చేయాలని ఇప్పటికే కుప్పం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మునిరత్నం సూచించారు.

**నందికొట్కూరులో...**

నందికొట్కూరు పట్టణంలోని టీడీపీ పార్టీ కార్యాలయంలో బుధవారం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నందికొట్కూరు మండల టీడీపీ పార్టీ కమిటీ మంగళవారం ప్రకటించింది. నంద్యాల పార్లమెంటు టీడీపీ పార్టీ అధ్యక్షులు గౌరవ వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పార్టీ జెండాను ఆవిష్కరించడం ఉంటుందన్నారు.

## భారీగా టిడిపిలో చేరిక



మహిళా మణులే తెలుగుదేశం పార్టీకి కొండంత అండని, రాష్ట్రంలోని మహిళా సోదరీమణులు, యువత చంద్రబాబు నాయకత్వానికి స్వచ్ఛందంగా మద్దతు తెలుపుతున్నారని టిడిపి నాయకులు వెనిగండ్ల రాము అన్నారు. మంగళవారం కృష్ణా జిల్లా గుడ్లవల్లేరు మండలం పెంజెండ్ర గ్రామానికి చెందిన 50 మంది మహిళలు, యువత తెలుగుదేశం పార్టీలో చేరారు. మహిళలకు పార్టీ కండువాలు కప్పి, వెనిగండ్ల రాము టిడిపిలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి తాను అన్ని విధాలుగా అండగా ఉంటానని వెనిగండ్ల రాము భరోసా ఇచ్చారు. టిడిపి అధికారంలోకి వస్తేనే తమకు భవిష్యత్తని ప్రజలు భావిస్తున్నారని, చంద్రబాబుని ముఖ్యమంత్రి చేయడమే టిడిపి కార్యకర్తల ఏకైక లక్ష్యమని రాము స్పష్టం చేశారు. భవిష్యత్తులో టిడిపి ప్రభంజనం ఏంటో గుడివాడలో చూపిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గుడివాడ నియోజకవర్గ సీనియర్ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

### మత్తాంధ్రప్రదేశ్ గా రాష్ట్రం



రాష్ట్రాన్ని మత్తాంధ్రప్రదేశ్ గా మారుస్తూ యువత భవిష్యత్తో సీఎం జగన్ రెడ్డి ఆడుకుంటున్నాడని కందుకూరు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు మంగళవారం పేర్కొన్నారు. కలియుగ వైకుంఠంగా ప్రపంచ వ్యాప్తంగా భక్తుల పూజలందుకుంటున్న తిరుమల వేంకటేశ్వరుడి సన్నిధిలో గంజాయి కలకలం సృష్టించటం రాష్ట్రంలో పరిస్థితులకు అద్దం పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.

## గంజాయి రవాణాను నియంత్రించాలి



ముఖ్యమంత్రి జగన్ పాలనలో గంజాయి డ్రగ్స్ వ్యాపారానికి రాష్ట్రం అడ్డాగా మారిందని తెలుగుదేశం పార్టీ సంతనూతలపాడు మండల అధ్యక్షులు మద్దినేని హరిబాబు విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన సంతనూతలపాడు లో పార్టీ కార్యాలయం నందు సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఒకప్పుడు రాష్ట్రం నుంచి దేశంలోని అన్ని ప్రాంతాలకు బియ్యం సరఫరా అయితే ఇప్పుడు గంజాయి సరఫరా అవుతుందని అన్నారు. దీంతో యువత పెడదారి పడుతున్నారని హరిబాబు ఆందోళన వ్యక్తం చేశారు. మత్తు మాఫియా నియంత్రణకు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఆంధ్ర రాష్ట్రంను గంజాయికి అడ్డాగా మార్చిన వైసీపీ



పెడన నియోజకవర్గం పెడన నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ కాగిత కృష్ణప్రసాద్ మంగళవారం మీడియా తో మాట్లాడారు. ఆంధ్ర రాష్ట్రంను గంజాయి కి అడ్డాగా మార్చిన వైసీపీ ప్రభుత్వం అని ఎద్దేవా చేశారు. ఒకప్పుడు ఎక్కడో ముంబయి లాంటి పెద్ద పెద్ద నగరాల్లో, పెద్ద పెద్ద పట్టణాల్లో మాత్రమే ఉండే గంజాయి డ్రగ్స్, ఇప్పుడు, వైఎస్ఆర్సిపి ప్రభుత్వం పుణ్యమా అంటూ, ఆంధ్ర రాష్ట్రంలోని మారుమూల గ్రామాలకి కూడా సైతం సరఫరా చేస్తున్నారంటే, దానికి కారణం సిఎం జగన్ అని ఆరోపించారు. అలాగే ఆంధ్ర రాష్ట్రంలో ఉన్నటువంటి పుణ్యక్షేత్రాలలో కెల్లా పవిత్రమైన కనీసం ధూమపానం కూడా చేయనటువంటి పుణ్యక్షేత్రమైన తిరుమల తిరుపతి దేవస్థానం వద్ద కూడా గంజాయి సరఫరా జరుగుతుందంటే ఈ జగన్మోహన్ రెడ్డి బాధ్యతారహిత పరిపాలనకు నిదర్శనం అని ధ్వజమెత్తారు.

# సంపాదకీయం



పార్టీ పాటలు

## పరిశ్రమలపై వైసీపీ సర్కార్ తప్పుడు ప్రచారం

రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం అధికారంలో వచ్చాక పారిశ్రామి అభివృద్ధి బాగా కుంటుబడిన విషయం అందరికీ తెలిసిందే. కొత్త పరిశ్రమలు రాకపోగా ఉన్నది కూడా ఇతర రాష్ట్రాలకు వరుస కట్టడం చూస్తూనే ఉన్నాం. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేకపోవడంతో నిరుద్యోగ సమస్య తీవ్రంగా పెరిగిపోయింది. డాక్టర్ వైఎస్ ఆర్ నవోదయం, వైఎస్ఆర్ జగనన్న బడుగు వికాసం, ఎం ఎస్ ఎం ఈ రిసార్ట్ తదితర పథకాలు ప్రభుత్వం ప్రకటించినా అమలు తీరు అంతంత మాత్రమేనని చెప్పాలి. పాలకులు మాత్రం తమ ఏలుబడిలో పారిశ్రామిక ప్రగతి బ్రహ్మాండంగా ఉందని గొప్పగా చెప్పుకుంటూ ప్రజలను భ్రమల్లో ఉంచేందుకు రకరకాలుగా ప్రయత్నిస్తున్నారు. జగన్ నాయకత్వంలో పారిశ్రామిక అభివృద్ధి సూచికలో రాష్ట్రం అగ్రగామిగా వెలిగిపోతుందంటూ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, అధికారులు మీడియా సమావేశా లలో ఊ దరగొట్టడం విచిత్రంగా అనిపిస్తుంది. తాజాగా ప్రచారం శృతిమించిందనే చెప్పాలి. ఈ తప్పుడు ప్రచారాన్ని ప్రజలకు నేరుగా వినిపించి నమ్మించేందుకు సెల్ ఫోన్ లకు వాయిస్ మెసేజ్ లు పంపిస్తున్నారు. సాధారణంగా వినియోగదారుల ఆకట్టుకునేందుకు వ్యాపార సంస్థలు ఇటువంటి ట్రిక్కులు ఉపయోగిస్తుంటాయి. ఆ జాబితాలో ఇప్పుడు వైసీపీ కూడా చేరిందన్నమాట. అయితే పారిశ్రామిక అభివృద్ధి పెట్టుబడులు, రాయితీలపై పచ్చి అబద్ధాలు ప్రచారం చేస్తూ వైసిపి ప్రభుత్వం ప్రజలను దారుణంగా మోసం చేస్తుందని చెప్పాలి. అందుకోసం కోట్ల రూపాయల ప్రయోధనాన్ని ఖర్చుపెట్టి టెలికం సంస్థలతో ఒప్పందం చేసుకున్నట్టు వార్తలు ప్రచారంలో ఉన్నాయి. హైదరాబాద్ ఎస్టిడి కోడ్ తో ఉన్న నంబర్ల నుంచి ప్రజల సెల్ ఫోన్లు మెసేజ్ లు వస్తున్నాయి. కోవిడ్ దెబ్బకు రాష్ట్రంలో చిన్న,, సూక్ష్మ మధ్య తరహా పరిశ్రమలు పరిస్థితి చాలా దారుణంగా తయారయింది. జగన్ గొప్పగా ప్రకటించిన పథకాలనే సక్రమంగా అమలు చేయకపోవడంతో వేల సంఖ్యలో పరిశ్రమలు మూతపడ్డాయి. వేలాదిమంది కార్మికుల ఉపాధి కోల్పోయారు. పరిశ్రమల నడపలేక అప్పుల వాయిదాలు కట్టలేక పారిశ్రామిక వేత్తలు నలిగిపోతున్నారు. రాష్ట్రంలో రెండు వేలకు పైగా కొత్త పరిశ్రమలు స్థాపించినట్లుగా ప్రభుత్వం ప్రచారం చేసుకుంటున్నది. ఈ ప్రచారమంతా వట్టి భూటకమని స్వయంగా చెప్పడం విశేషం. ప్రభుత్వ విధానాల వల్ల కొత్తగా ఎంఎస్ఎమ్ ఈ లు ప్రారంభించే ఆలోచన చేయాలంటేనే భయపడే పరిస్థితి ఉందంటున్నారు. సాధారణంగా పరిశ్రమల స్థాపించినప్పుడు ప్రభుత్వం కొత్త సబ్సిడీ, ఇతర ఇతర సహాయం చేస్తుందని కానీ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాక మూడు సంవత్సరాలు నడిపి, చెప్పిన ఉద్యోగాలు ఇచ్చి ఉత్పత్తి లక్ష్యంలో 80% సాధిస్తేనే సబ్సిడీలు వస్తాయని వైసీపీ సర్కార్ మెలిక పెట్టిందని చిన్న తరహా పరిశ్రమలు వాపోతున్నారు. ప్రభుత్వ విధానాల వల్ల రుణాలు ఇవ్వడానికి బ్యాంకులో కూడా ముందుకు రావడం లేదు. కొత్త పరిశ్రమలు రాకపోవడంతో ఉద్యోగ ఉపాధి కల్పన తీవ్రంగా తగ్గిపోయింది. నిరుద్యోగ రేటు లో దేశంలో మొదటి వరుసలో ఉన్న రాష్ట్రాల్లో ఏపీ కూడా ఉండటం గమనించదగ్గ విషయం. టీడిపి హయంలో 2017-19 మధ్య కాలంలో పరిశ్రమలో ఐటి రంగాల్లో వృద్ధిరేటు 10.5% గా ఉంటే జగన్ ప్రభుత్వ ఉద్యోగం 4.3 శాతానికి పడిపోయినట్టు గణాంకాలు చెబుతున్నాయి. ఇటీవల పార్లమెంట్ లో కేంద్ర ప్రభుత్వం ఈ వివరాలు వెల్లడించింది. ప్రతి ఏడాది ఆగస్టు నెలలో ఎం ఎస్ ఎం ఈ ప్రచారాలు చేస్తామని సంక్షేమ క్యాలెండర్ లో పేర్కొన్న జగన్ సర్కార్ ఈ హామీని అమలు చేయడంలో చేతికిలబడిందని చెప్పాలి.

## ఒంటిపూట బడులు ఇంకెప్పుడు

- టీడీపీ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాం గోపాల్ రెడ్డి



తన అసమర్థ పాలనతో విద్యావ్యవస్థను భ్రష్టుపట్టించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విద్యార్థుల సంక్షేమం, బాగోగులనూ గాలికొదిలేయడం దుర్మార్గం. మార్చి నెల ముగుస్తున్నా ఒంటిపూట బడులు నిర్వహించేందుకు ప్రభుత్వం ఆసక్తి చూపకపోవడం ఒక్క రాజారెడ్డి రాజ్యాంగంలోనే సాధ్యమవుతోంది. ఎండలు మండిపోతుంటే హాఫ్ డే స్కూల్స్ పెట్టడానికి ప్రభుత్వానికి వచ్చిన ఇబ్బందేంటో అర్థం కావడంలేదు. అకడమిక్ క్యాలెండర్ ప్రకారం మార్చి మొదటి లేదా రెండో వారంలో ఒంటిపూట బడులు పెట్టడం దశాబ్దాలుగా అమలవుతోంది. ఉపాధ్యాయులపై కక్షసాధింపు చర్యల్లో భాగంగానే ఒంటిపూట బడులు పెట్టడంలేదు. పైగా దీనిపై ప్రశ్నించిన ఉపాధ్యాయులపై విద్యామంత్రి బొత్స సత్యనారాయణ ఆగ్రహం వ్యక్తం చేయడం సిగ్గుచేటు. ఒంటిపూట బడులు పిల్లలకా? మీకా అంటూ మంత్రి చులకనగా మాట్లాడటం నీతిమాలినచర్య. ఏసీ రూముల్లో, ఏసీ కార్లలో తిరిగే ముఖ్యమంత్రి, మంత్రులకు స్కూలు పిల్లల కష్టాలు ఏం తెలుస్తాయి? అధికారంలోకి వచ్చిన నాలుగేళ్లలో ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి ఒక్క బడినైనా పూర్తిస్థాయిలో సందర్శించారా? పిల్లల ఇబ్బందులు తెలుసుకున్నారా? పట్టుమని పదిరోజులు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించమంటే అన్ని రోజులు మా వల్ల కాదని వైసీపీ నేతలు కళ్లు తేలేస్తారు. చిన్నపిల్లలు మాత్రం మండే ఎండల్లో రోజంతా స్కూళ్లలో ఉండాలా? ప్రభుత్వం ఇప్పటికైనా ఉపాధ్యాయులపై కక్షసాధింపు ధోరణి పక్కనపెట్టాలి. విద్యార్థుల సంక్షేమం దృష్టిలో పెట్టుకుని ఒంటిపూట బడులు నిర్వహించాలి.

## అంబేద్కర్ విగ్రహంపై దాడి అప్రజాస్వామికం

- కె. ఎస్. జవహర్, మాజీ మంత్రి



పశ్చిమ గోదావరి జిల్లా తణుకు నియోజకవర్గం ముద్దాపురం గ్రామంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ విగ్రహంపై దాడి ప్రజాస్వామ్యానికి మచ్చ. జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక మహనీయుల విగ్రహాలపై దాడులు నిత్యకృత్యమైపోయాయి.

ఈ దాడి అంబేద్కర్ పైనే కాదు దళితులపైనా, వారి ఆత్మగౌరవంపైనా జరిగిన దాడి. ఘటన జరిగిన వెంటనే నిందితులను కఠినంగా శిక్షించి ఉంటే ఇలాంటివి మళ్లీ జరిగేవి కాదు. ప్రభుత్వం, పోలీసులు తమకేం సంబంధం లేనట్టు వ్యవహరించడం వల్లే మహనీయులకు పదే పదే అవమానం జరుగుతోంది. భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను అనుభవిస్తూ అంబేద్కర్ పైనే విషం కక్కుతున్నారు.

నాలుగేళ్లుగా రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాలకు రక్షణ లేకుండా పోయింది. రాజారెడ్డి రాజ్యాంగం అమలు చేస్తూ దళితుల హక్కులను సీఎం జగన్ రెడ్డి కాలరాస్తున్నారు. దళిత డ్రైవర్ సుబ్రమణ్యంను కిరాతకంగా చంపి డోర్ డెలివరీ చేశారు.

కరోనా సమయంలో ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించిన దళిత డాక్టర్ సుధాకర్, చీరాలకు చెందిన కిరణ్ ను పొట్టనపెట్టుకున్నారు. వైసీపీ నాయకుల అవినీతిని నిలదీసిన చిత్తూరు డాక్టర్ అనితా రాణి పట్ల అసభ్యంగా ప్రవర్తించారు. ఇప్పటికైనా జగన్ రెడ్డి తన బుద్ధి మార్చుకోవాలి. మహానుభావల విగ్రహాలను ధ్వంసం చేస్తున్న వారిని కఠినంగా శిక్షించాలి. మరోసారి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలి.

## ఎన్జీటి జరిమానా సిఎం సొంత ఖజానా నుంచి చెల్లించాలి

- కన్నా లక్ష్మీనారాయణ డిమాండ్



రాష్ట్రంలో ఇసుక దోపిడీ పై జాతీయ హరిత ట్రిబ్యునల్ విధించిన జరిమానా సిఎం సొంత నిధుల నుంచి చెల్లించాలని టిడిపి నాయకుడు కన్నా లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. పర్యావరణ నిబంధనలకు విరుద్ధంగా ప్రకృతి వనరులను కొల్లగొడతున్నారన్నారు. గుంటూరు లో టీడిపి నాయకుడు తాళ్ళ వెంకటేష్ యాదవ్ తో కలిసి మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కన్నా మాట్లాడారు. ఇసుక దోపిడీ అంతా సిఎం కనుసన్నల్లోనే జరుగుతున్నం దున, వైసీపీ నాయకులే దానిపై కోర్టును ఆశ్రయించినట్లు తనకు సమాచారం వుందన్నారు. జాతీయ హరిత ట్రిబ్యునల్ లీచ్ కు కోటి రూపాయల వంతున జరిమానా విధించింది అని చెప్పారు. నిబంధనలకు విరుద్ధంగా సిఎం చేస్తున్న ఇసుక దోపిడీ కి ప్రభుత్వ ఖజానా నుంచి ప్రజాధనాన్ని జరిమానా గా ఎందుకు చెల్లించాలి అని ప్రశ్నించారు. కోర్టు ఆదేశాలు వెలువడిన అనంతరం కూడా ఏమాత్రం లెక్క చేయకుండా నదీ గర్భంలో యంత్రాలతో ఇసుకను బహిరంగంగా తరలిస్తున్నారని ఆరోపించారు. అందుకు సంబంధించిన ఫోటోలను మీడియాకు విడుదల చేశారు. ప్రస్తుత సిఎం ప్రతిపక్షంలో వున్నప్పుడు చెప్పిన మాటలు అన్నీ మోసపూరితమేనన్న విషయం ఇప్పుడు స్పష్టమయింది అన్నారు. అధికారంలోకి రాగానే ఆరునెలల పాటు అసలు ఇసుక దొరకకుండా చేసి కృత్రిమ కొరత సృష్టించారని చెప్పారు. ఫలితంగా 50 లక్షలమంది భవన నిర్మాణ కార్మికులు రోడ్డున పడ్డారన్నారు. వారంతా ఆకలితో అలమటిస్తున్నా పట్టించుకోకుండా ఇసుక దోపిడీకి పాల్పడ్డారని ఆరోపించారు. రాష్ట్రంలో ఇసుక దోపిడీకి అడ్డుకట్ట వేసి ప్రకృతి వనరులను పరిరక్షించాలని డిమాండ్ చేశారు.

ప్రజావాణి

చైతన్యరథం

https://www.telugudesam.org/

"ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆత్మసాక్షిగా ఓటేసి వైసిపికి చెందిన నలుగురు ఎమ్మెల్యేలను సస్పెండ్ చేయడం దారుణం. మా పార్టీతో 40 మంది ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారు. శ్రీదేవినే ఊసరవెల్లి అని మంత్రి సంబోధించడం సరికాదు. - వంగలపూడి అనిత



## కేసుల కోసం పోలవరం, అమరావతి తాకట్టు: దేవినేని



బాబాయ్, కోడికత్తి కేసుల మాఫీ కోసం పోలవరం, అమరావతిని ముఖ్యమంత్రి జగన్ తాకట్టు పెట్టేశారని మాజీ మంత్రి, టిడిపి సీనియర్ నాయకులు దేవినేని ఉమామహేశ్వరరావు ఫేస్‌బుక్ ద్వారా తెలియజేశారు. రెండేళ్లుగా డయాఫ్రమ్ వాల్‌ను గాలికి వదిలేసి 10నెలల్లో పోలవరం ప్రాజెక్ట్ కడతారా ? కేంద్రం నుంచి రూ.2,600కోట్లు రాబట్టుకోలేని చేతగాని సర్కార్ అని ఎద్దేవా చేశారు. చంద్రబాబు పోలవరం పనులు 72% చేశారని కేంద్రమే చెప్పిందన్నారు. తెలుగుదేశం పార్టీ హయాంలో ఆమోదం పొందిన రూ.55,548కోట్ల డీపీఆర్ -2ని ఆమోదింప చేయడం చేతకాలేదని వాపోయారు.

పోలవరం ప్రాజెక్ట్‌ని మినీ రిజర్వాయర్‌గా మార్చి ప్రాజెక్ట్ ఎత్తుని 41.15 మీటర్లకు పరిమితం చేశారన్నారు. నిర్వాసితుల సొమ్ము దోచేసి, వారిని గోదావరిలో ముంచేశారని విమర్శించారు. 6 నెలల్లో ప్రాజెక్ట్ పనులు ఎంత శాతం చేశారో నిర్వాసితులకు ఎంత ఇచ్చారో పూర్తి వాస్తవాలతో శ్వేతపత్రం విడుదల చేసే దమ్ము, ధైర్యం సీఎం జగన్‌కు ఉన్నాయా? అంటూ సోషల్ మీడియా ద్వారా ప్రశ్నించారు.

## భవిష్యత్తు మనదే: జేసి ప్రభాకర్ రెడ్డి



భవిష్యత్తు మనదే భరోసాగా ఉండండి కష్టపడి పని చేసిన ఏ కార్యకర్తను మర్చిపోను మీ కళ్ళల్లో ఆనందం చూస్తా అని తాడిపత్రి మునిసిపల్ ఛైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి కార్యకర్తలను మంగళవారం ఉత్సాహపరిచారు. పెద్దవడుగూరు మండల టిడిపి కార్యకర్తలతో ఆత్మీయ సమావేశాన్ని తాడిపత్రిలోని జెసి స్వగృహంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తుపై అధైర్య పడవద్దు అని టిడిపి గెలుపు మీ అందరి గెలుపు అని కష్టపడి పని చేస్తేనే విజయ అవకాశాలు ఉంటాయని జెసి ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో తాడిపత్రి నియోజవర్గ నాయకులు, కార్యకర్తలు నిద్రాహారాలు మాని టిడిపి విజయానికి కృషి చేశారని ఆయన ప్రశంసించారు. ఏమాత్రం అజాగ్రత్త పడవద్దని ప్రజల్లో మమేకం కావాలని ఆయన పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీపై ప్రజల్లో నమ్మకం కలిగించాల్సిన బాధ్యత కార్యకర్తలదేనన్నారు. వ్యవస్థలకు భయపడాల్సిన అవసరం లేదని, ఎన్ని తప్పుడు కేసులు పెట్టినా ధైర్యంగా ఎదుర్కొంటున్నారని కార్యకర్తలను ప్రశంసించారు. 300 మంది మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు ఈ సమావేశానికి హాజరయ్యారు. సమావేశం అనంతరం కార్యకర్తలకు విందు ఏర్పాటు చేసినట్లు టిడిపి వర్గాలు తెలిపాయి.

## మైనార్టీల సమస్యలపై కలెక్టర్ ని కలిసిన టిడిపి నేతలు

నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి సాబీర్ ఖాన్ ఆధ్వర్యంలో నెల్లూరు కలెక్టరేట్ కార్యాలయంలో తిక్కన ప్రాంగణంలో జరుగుతున్న సోమవారం స్పందనలో జిల్లా కలెక్టర్ చక్రధర్ బాబుని కలవడం జరిగింది. ఈ సందర్భంగా నెల్లూరు పార్లమెంటు అధికార ప్రతినిధి సాబీర్ ఖాన్ మాట్లాడుతూ నెల్లూరు, మరియు రూరల్ నియోజకవర్గంలో ముస్లిం మైనార్టీలకు సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలలో జాప్యం జరుగుతుందని స్పందనలో కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు తెలుగుదేశం పార్టీ



జిల్లా కార్యదర్శి కనపర్తి గంగాధర్, ఎంప రసూల్, మునీర్, సత్తార్ సుబ్రహ్మణ్యం, శేషు, శివ , మణికంఠ, గీతాకృష్ణ కోటయ్య తదితరులు పాల్గొన్నారు

## సుప్రీంకోర్టులో అమరావతి కేసు జూలై 11 కు వాయిదా



రాజధాని అమరావతికి సంబంధించిన కేసుల అంశంలో ఏపి ప్రభుత్వానికి మరోసారి ఎదురు దెబ్బ తగిలింది. కేసు విచారణ చేపట్టాలని ఏపీ ప్రభుత్వ న్యాయవాదులు చేసిన విజ్ఞప్తిని జస్టిస్ కెఎం జోసెఫ్, జస్టిస్ బీవీ నాగరత్నతో కూడిన ద్వి సభ్య ధర్మాసనం తిరస్కరించింది. జూలై 11న తొలి కేసుగా విచారణకు తీసుకుంటామని స్పష్టం చేసింది. హైకోర్టు తీర్పు పై స్టే ఇవ్వాలని ఏపీ ప్రభుత్వ న్యాయవాదులు కోరగా అందుకు ధర్మాసనం నిరాకరించింది. పిటిషన్ దాఖలు చేసిన వారిలో కొంతమంది రైతులు చనిపోయారని ప్రతి వాదులు కోర్టు దృష్టికి తెచ్చారు. మరణించిన వారి తరఫున ప్రతినిధులు ప్రతివాదులుగా ఉండేది అనుమతి నివ్వాలని కోరగా అందుకు అనుమతించిన ధర్మాసనం వారికి నోటీసులు పంపాలని ప్రభుత్వ న్యాయవాదులను ఆదేశించింది. రాజధాని అంశంపై దాఖలు అయిన పిటిషన్ వెంటనే విచారించాలన్న ఏపీ ప్రభుత్వ న్యాయవాదుల విజ్ఞప్తి పై జస్టిస్ జోసేఫ్ అసహనం వ్యక్తం చేశారు. ఒక కేసు విచారణ పూర్తి కాకుండా మరొక కేసు ఎలా విచారిస్తామని ప్రశ్నించారు. నిబంధనల ప్రకారం అలా కుదరదని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది ముంబై మున్సిపల్ కార్పొరేషన్ కు సంబంధించిన కేసు విచారణ జరుగుతోంది. ఈ కేసు సగంలో ఉండగా భోజనం విరామం సమయం వచ్చింది దాని తర్వాత వేరే అంశాలు, కేసులకు సంబంధించిన మెన్షనింగ్స్ జరిగాయి. ముంబై కేసు విచారణ తిరిగి ప్రారంభించే ముందు న్యాయవాదులు అమరావతి పిటిషన్ తీసుకోవాలని కోరగా జస్టిస్ జోసేఫ్ అసహనం వ్యక్తం చేస్తూ ఈ కేసు విచారణ సగంలో ఉంది, మీ కేసు ఎలా తీసుకోవాలని ప్రశ్నించారు.

## ఏపీలో ముందస్తు ఎన్నికలు : బోండా ఉమా



ఏపీలో ఎన్నికలపై టీడీపీ నేత బోండా ఉమామహేశ్వరరావు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఏపీలో ముందస్తు ఎన్నికలొచ్చే అవకాశం ఉందని స్పష్టం చేశారు. ఏపీలో ఎప్పుడు ఎన్నికలొచ్చినా సిద్ధంగా ఉన్నామని తెలిపారు. జనసేనతో పొత్తు నిర్ణయం.. చంద్రబాబు , పవన్ కళ్యాణ్‌లు కలిసి తీసుకుంటారని చెప్పారు. పది కోట్లు కాదు.. వైసీపీ ఎమ్మెల్యేలు పది వేల రూపాయల ఖరీదు కూడా చేయరని వ్యాఖ్యలు చేశారు. ఎమ్మెల్యేలు కొనుగోలుపై వైసీపీ చెత్త ఆరోపణలను బోండా ఉమా ఖండించారు.

## భక్తుల మనోభావాలు పట్టించుకోని జగన్ ప్రభుత్వం : యార్లగడ్డ సుచిత్ర



ప్రపంచ ప్రసిద్ధ ఆధ్యాత్మిక క్షేత్రం తిరుమలలో మద్యం, మాంసం, సిగిరెట్లు వంటి మాదకద్రవ్యాలు పూర్తిగా నిషేధం. అలాంటి ప్రదేశంలో నేడు గంజాయి విచ్చలవిడిగా లభ్యం కావడం భక్తుల మనోభావాలు దెబ్బతిస్తున్నాయని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర తెలుగు మహిళా అధికార ప్రతినిధి యార్లగడ్డ సుచిత్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ... గంజాయికి నిలయంగా ఆ దేవదేవుడి ఆనంద నిలయమైన తిరుమల క్షేత్రం నిలవడం బాధాకరమన్నారు. గతంలో ఆర్టీసీ బస్ టికెట్లపై అన్యమత ప్రచారం చేసి... భక్తుల మనోభావాలను దెబ్బతీశారు. దేవస్థానం సప్తగిరి పుస్తకాల్లో సైతం అన్యమత ప్రచారం చేయడం దుర్మార్గం.

జగన్ ముఖ్యమంత్రి అయిన నాటినుండి రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ అదుపు తప్పింది. మహిళలపై దాడులు, అత్యాచారాలు పెరిగిపోతున్న వాటిని అరికట్టడంలో వైసీపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. గంజాయి రవాణాలో దేశంలోనే ఏపీ అగ్రస్థానంలో ఉందనే విషయాన్ని నార్కోటిక్స్ బ్యూరో వార్షిక నివేదికలో పేర్కొనడం ప్రభుత్వానికి సిగ్గు అనిపించడం లేదా? అని ఆమె ప్రశ్నించారు. గంజాయి ఎక్కడ పట్టుబడిన దాని మూలాలు ఏపీలో ఉంటున్నాయి. జగన్ అమ్ముతున్న జె బ్రాండ్ మద్యం, గంజాయి వలన యువత, నిరుద్యోగులు పక్కదారి పట్టడమే కాకుండా అరాచకాలకు పాల్పడుతున్నారని అన్నారు. వైసీపీ పాలనతో రాష్ట్రం మరో 20 ఏళ్లు వెనక్కి వెళ్లిపోయిందని, జగన్‌ను సొంతపార్టీ నేతలే నమ్మడం లేదన్నారు. ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో నాలుగు స్థానాల్లో టీడీపీ జయకేతనం ఎగరవేయడం శుభసూచికమని, ఇది మార్పుకు సంకేతమన్నారు.

సైకో పోవాలి - సైకిల్ రావాలని ప్రజలు కోరుకుంటున్నారని రాబోయే రోజుల్లో వైసీపీ పూర్తిగా ఇంటి బాట పట్టడం ఖాయమని యార్లగడ్డసుచిత్ర వ్యాఖ్యానించారు. ఈ సమావేశంలో తెలుగు మహిళా నాయకురాలు బొప్పన నీరజ, యడ్లపల్లి నళిని పాల్గొన్నారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/



కేంద్ర బడ్జెట్ 2023-24 ను పార్లమెంటు ఆమోదించింది. ఆర్థిక బిల్లు 2023పై ఎటువంటి చర్చ జరపకుండానే రాజ్యసభ ఆమోదించి లోక్‌సభకు పంపడంతో బడ్జెట్ కసరత్తు పూర్తయ్యింది.

- నిర్మలా సీతారామన్, కేంద్ర ఆర్థికశాఖామంత్రి

# 'ఖలిస్థాన్' వాదులపై కఠిన చర్యలొద్దు

## అకల్‌తఖ్త్ జతేదార్ అల్టిమేటమ్

ఖలిస్థాన్ వేర్పాటువాద బోధకుడు అమృతపాల్ సింగ్‌పై పంజాబ్ పోలీసులు అణిచివేతపై భగవంత్ మాన్ ప్రభుత్వం, కేంద్రంపై అకల్ తఖ్త్ తీవ్రంగా హెచ్చరించింది. హిందూ దేశాన్ని డిమాండ్ చేసే వారిపై ఇలాంటి చర్య ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించింది. వేర్పాటువాద బోధకుడికి వ్యతిరేకంగా అణిచివేత సమయంలో పట్టుబడిన సిక్కు యువకులను విడుదల చేయాలని అకల్ తఖ్త్ జతేదార్ గియానీ హర్‌ప్రీత్ సింగ్ రాష్ట్ర ప్రభుత్వానికి 24 గంటల అల్టిమేటం ఇచ్చారు. పంజాబ్‌లోని పరిస్థితులపై చర్చించేందుకు మేధావులు, న్యాయవాదులు, పాత్రికేయులు, మత, సామాజిక నేతలతో కూడిన సిక్కు సంస్థల సమావేశంలో ఆయన ప్రసంగించారు. సిక్కులకు అకల్ తఖ్త్ అత్యున్నత అధికార స్థానం. సింగ్‌కు మద్దతిచ్చినందుకు, ఖలిస్థాన్‌కు అతని డిమాండ్‌కు అరెస్టయిన వారిపై కఠినమైన జాతీయ భద్రతా చట్టాన్ని ఎందుకు ప్రయోగించారని ప్రశ్నిస్తూ, హిందూ దేశాన్ని డిమాండ్ చేసేవారు లక్షల మంది ఉన్నారని, హిందూ రాష్ట్రం కోసం పిలుపునిచ్చే వారిపై కూడా కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. వారిపై కూడా జాతీయ భద్రతా చట్టాన్ని ప్రయోగించాలని కోరారు. దేశవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డారని తేలితే, ప్రివెంటివ్ కస్టడీలోకి తీసుకున్న వారిని విడుదల చేయాలని రాష్ట్ర పోలీసులను కోరినట్లు ముఖ్యమంత్రి మాన్ చెప్పారు. అయితే శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ఎవరైనా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. 353 మందిని ప్రివెంటివ్ కస్టడీలో ఉంచగా 197 మందిని విడుదల చేసినట్లు పంజాబ్ పోలీసులు తెలిపారు. అకల్ తఖ్త్



జతేదార్ ఎలాంటి హింసాత్మక నిరసనలకు వ్యతిరేకంగా హెచ్చరించారు. అరెస్టు చేసిన యువకులను విడుదల చేయకపోతే, 'దూకుడుగా ఉండకూడదు. కానీ దౌత్యపరంగా వారికి సమాధానం చెప్పాలని అన్నారు. పోలీసు కస్టడీలో ఉన్న వారి విడుదల కోసం హైకోర్టును ఆశ్రయిస్తామని చెప్పారు. బైసాఖి తర్వాత అకల్ తఖ్త్ ఈ విషయాన్ని దేశవ్యాప్తంగా, ప్రపంచవ్యాప్తంగా చేపడుతుందని ఆయన చెప్పారు.

మాకు ఏం చేస్తున్నారో వారికి చెబుతామని ఆయన అన్నారు. సిక్కుల పరువు తీశారని ఆరోపిస్తున్న వార్తా ఛానెళ్లను కూడా ఆయన టార్గెట్ చేశారు.. దర్యాప్తు సంస్థలు, వార్తా ఛానెళ్ల ద్వారా 'కథనం' సెట్ చేయబడిందని ఆరోపిస్తూ, అకల్ తఖ్త్ జతేదార్, "న్యూస్ ఛానెళ్లు చేస్తున్న విద్వేషపూరిత ప్రచారంగా కొట్టిపారేశా రు. అంతకుముందు ఒక ప్రకటనలో, పోలీసుల ముందు లొంగి పోవాలని, దర్యాప్తుకు సహకరించాలని అమృతపాల్ సింగ్‌ను కోరింది. ఇంతవరకు తనను ఎందుకు పట్టుకోలేక పోయారని, పోలీసుల సమర్థతను కూడా జతేదార్ ప్రశ్నించారు.

# అన్నా డీఎంకే ప్రధాన కార్యదర్శి ఈపీఎస్

ఎడప్పాడి కె పళనిస్వామి (ఈపీఎస్) మంగళవారం ఎఐఎడిఎంకె జనరల్ సెక్రటరీగా పదోన్నతి పొందారు. తన ప్రత్యర్థి ఓ పన్నీర్ సెల్వం (ఓపీఎస్)పై నాయకత్వ సమస్యపై హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన నిమిషాల తర్వాత పార్టీపై పూర్తి నియంత్రణ సాధించారు. 2022 జులై 11 పార్టీ జనరల్ కౌన్సిల్ తీర్మానాలు, ప్రధాన కార్యదర్శి ఎన్నికల నిర్వహణకు వ్యతిరేకంగా పదవీచ్యుతుడైన ఓపీఎస్, ఆయన సహాయకులు దాఖలు చేసిన అన్ని పిటిషన్లను మద్రాస్ హైకోర్టు తిరస్కరించిన వెంటనే 68 ఏళ్ల తాత్కాలి క ప్రధాన కార్యదర్శిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. సంబంధిత ఎన్నికల అధికారులచే పార్టీ ప్రధాన కార్యాలయంలో ఉన్నత పదవికి ఎన్నిక జరిగింది. తనను ఎన్నుకున్నందుకు మద్దతుదారులకు మాజీ ముఖ్యమంత్రి ఈపీఎస్ కృతజ్ఞతలు తెలిపారు. ఆయన ఔన్నత్యం అన్నాడీఎంకేను మంది రోజుల వైపు నడిపించగలదని పార్టీకి చెందిన పలువురు నాయకులు ఆనందో త్సాహాలతో ఉన్నారు. పార్టీని గతంలో



పన్నీర్‌సెల్వం, పళనిస్వామి వరుసగా సమన్వయకర్త, జాయింట్ కోఆర్డినేటర్‌గా నడిపించినప్పటికీ, ఈపీఎస్ బలమైన వ్యక్తి మద్దతుదారులు ఆయనకు 'ఒకే నాయకుడు' పదవికి మద్దతు ఇచ్చారు.

# ప్రభుత్వ బంగ్లాను ఖాళీ చేయాలని రాహుల్‌కు నోటీసు

లోక్‌సభ సభ్యునిగా అనర్హత వేటు పడిన నేపథ్యంలో తనకు కేటాయించిన ప్రభుత్వ బంగ్లాను ఏప్రిల్ 22లోగా ఖాళీ చేయాలని కాంగ్రెస్ నాయకుడికి సోమవారం నోటీసులు అందాయి. కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ మంగళవారం లోక్‌సభ సెక్రటేరియట్ లేఖకు జవాబు ఇచ్చారు. తన హక్కులకు భంగం కలగకుండా పార్లమెంటు దిగువ సభ నుంచి అనర్హత వేటుకు గురైన తరువాత తన అధికారిక బంగ్లా ఖాళీ చేయడంపై లోక్‌సభ సెక్రటేరియట్‌కు కట్టుబడి ఉంటానని చెప్పారు. గత వారం పరువు నష్టం కేసులో దోషిగా తేలిన తర్వాత లోక్‌సభ సభ్యునిగా అనర్హత వేటు పడిన నేపథ్యంలో ఏప్రిల్ 22లోగా తనకు కేటాయించిన ప్రభుత్వ బంగ్లాను ఖాళీ చేయాలని గాంధీకి సోమవారం నోటీసు అందిందని అధికారిక వర్గాలు తెలిపాయి. 12 తుగ్లక్ లేన్‌లోని తన నివాసాన్ని రద్దు చేయడం గురించి సోమవారం లేఖ రాసిన సెక్రటేరియట్‌కు ధన్యవాదాలు తెలుపుతూ రాహుల్ ఇలా అన్నారు, 'గత నాలుగు పర్యాయాలు లోక్‌సభకు ఎన్నికైన సభ్యుడిగా, ఇది ప్రజల ఆదేశం. నేను ఇక్కడ గడిపిన సంతోషకరమైన జ్ఞాపకాలకు రుణపడి ఉన్నాను. నా హక్కులకు భంగం కలగకుండా, నేను మీ లేఖలో ఉన్న వివరాలకు కట్టుబడి ఉంటానని ఆయన లోక్‌సభ సెక్రటేరియట్‌కు పంపిన లేఖలో పేర్కొన్నారు.

# బేలూరు మఠాన్ని సందర్శించిన ద్రౌపది ముర్ము



19వ శతాబ్దం చివరలో స్వామి వివేకానంద స్థాపించిన రామకృష్ణ మఠం, రామకృష్ణ మిషన్ ప్రధాన కార్యాలయమైన బేలూరు మఠాన్ని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మంగళవారం సందర్శించారు. పశ్చిమ బెంగాల్ గవర్నర్ సివి ఆనంద బోస్‌తో కలిసి ముర్ము ఉదయం 8.45 గంటలకు మఠానికి చేరుకున్నారు. ఆమెను మిషన్ జనరల్ సెక్రటరీ స్వామి సువీరానందజీ మహరాజ్, రాష్ట్ర మంత్రి బీర్బాహ్ హన్సా కలిశారు.

## మోదీపై ద్వేషాన్ని దేశంపై చూపుతున్న రాహుల్

స్మృతి ఇరానీ



కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీకి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీపై ద్వేషం ఉందని, ఆ విద్వేషం దేశాన్ని ద్వేషించే స్థాయికి మారిందని కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ ఆరోపించారు. దొంగలందరికీ ఇంటి పేరు మోదీ ఎలా అవుతోందని రాహుల్ చేసిన వ్యాఖ్యలు లోక్‌సభ సభ్యత్వాన్ని కోల్పోవడానికి దారి తీసిన సంగతి తెలిసిందే. స్మృతి ఇరానీ మంగళవారం విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ, ప్రధాని మోదీపై రాహుల్ గాంధీకున్న ద్వేషం రాజకీయ నైరాశ్యం వల్ల యావత్తు దేశాన్ని అవమానించే స్థాయికి చేరిందన్నారు. ప్రధానిని అవమానిస్తూ, యావత్తు ఓబీసీ కమ్యూనిటీని అవమానించడం తెలివైన పని అని ఆయన భావిస్తున్నారన్నారు. ఆయన మోదీని పార్లమెంటులో దూషించారని, మోదీపై ఆరోపణలు చేశారని, అయితే తన సంతకంతో ఉన్న తన స్టేట్‌మెంట్‌ను సరిచూసుకోలేక పోయారని దుయ్యబట్టారు. ఆయనకు కోర్టు శిక్ష విధించ డానికి కారణం కేవలం ఓ వ్యక్తిని దూషించినందుకు కాదని, యావత్తు ఓబీసీ కమ్యూనిటీని దూషించినందు కని, ఈ విషయం దేశంలోని ప్రతి పౌరునికి తెలుసునని అన్నారు.

## ఈపీఎఫ్ఓ ఖాతాదారులకు శుభవార్త !

ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ (ఈపీఎఫ్ఓ) ఖాతాదారులకు శుభవార్త చెప్పింది. విశ్వసనీయ వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం 2022-23 సంవత్సరానికి ఉద్యోగుల భవిష్య నిధిపై వడ్డీ రేటును 8.15 శాతంగా నిర్ణయించింది. అంతకుముందు సంవత్సరంలో ఈ వడ్డీ రేటు సంవత్సరానికి 8.10 శాతం అనే విషయం తెలిసిందే. ఈ సంస్థలో దాదాపు ఏడు కోట్ల మంది ఖాతాదారు లున్నారు. 2022 మార్చిలో ఈపీఎఫ్ఓ వడ్డీ రేటును సంవత్సరానికి 8.10 శాతంగా నిర్ణయించే సరికి ఖాతా దారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మూడు దశాబ్దాల్లో ఇది చాలా తక్కువ వడ్డీ రేటు అని మండిపడ్డారు. మన దేశంలో పింఛను విధానం ఏకరీతిగా లేదు. భవిష్య నిధి మాత్రమే సాంఘిక భద్రతకు అత్యంత ప్రధాన వనరుగా ఉంది. పదవీ విరమణ తర్వాత ఆదాయాన్ని హామీ ఇస్తోంది. ఉద్యోగుల భవిష్య నిధులు మరియు మిసిలేనియస్ ప్రొవిజన్స్ యాక్ట్, 1952 ప్రకారం ఉద్యోగుల భవిష్య నిధిలో పొదుపు చేయడం తప్పనిసరి.

చైతన్యరథం
https://www.telugudesam.org/

"రష్యా ఓపిగ్గా ఉంది. సైనికశక్తితో ఇతరులను కవ్వించాలని అనుకోవడం లేదు. అయితే ఉనికికే ముప్పు ఎదురైతే అమెరికా సహా ఎలాంటి వ్యతిరేక శక్తులనైనా ధ్వంసం చేయగల సత్తా మాకు ఉంది".

- నికోలోయ్ పత్రుషేవ్



# అణ్వాయుధాల ఉత్పత్తి వైపు ఉ.కొరియా చూపు

**సార్వభౌమాధికారాన్ని ప్రశ్నిస్తే సర్వనాశనమే: కిమ్**

సియోల్ - ఆయుధస్థాయి అణు పదార్థాల ఉత్పత్తిని విస్తరించాలని, మరింత శక్తిమంతమైన ఆయుధాలు తయారు చేయాలని ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్‌జోంగ్ ఉన్ పిలుపునిచ్చారు.

కిమ్ తాజా బెదిరింపు, అణ్వాయుధ ఉత్పత్తిని విపరీతంగా పెంచుతామని గతంలో ఇచ్చిన వాగ్దానాన్ని రెట్టింపు చేయడం, అమెరికా నేవీ క్యారియర్ స్ట్రైక్ గ్రూప్ మంగళవారం దక్షిణ కొరియా పర్యటన ఉన్న నేపథ్యంలో కిమ్ ఈప్రకటన చేశారు. అమెరికా నావీ పర్యటన గురించి దేశంలోని అణ్వాయుధ సంస్థ అధికారులు కిమ్‌కు సమాచారం అందించారు.

ఉత్తర కొరియా తన అణ్వాయుధాలను "ఎప్పుడైనా మరియు ఎక్కడైనా" ఉపయోగించడానికి సిద్ధంగా ఉండాలని అధికారిక కొరియన్ సెంట్రల్ న్యూస్ ఏజెన్సీ పేర్కొంది. అణ్వాయుధాల ఉత్పత్తిని పెంచడం కోసం అణు పదార్థాల ఉత్పత్తిని దూరదృష్టితో విస్తరించే యత్నాలను చేపట్టాలని కిమ్ అధికారులను ఆదేశించారు. అలా



అణ్వాయుధాలతో సిద్ధంగా ఉన్నప్పుడు శత్రువు ఖచ్చితంగా వెనకడుగు వేస్తాడని, ప్రజలను రెచ్చగొట్టడం ద్వారా దేశ సార్వభౌమాధికారాన్ని ప్రశ్నించే సాహసం చేయడని కిమ్ అన్నారు. గతేడాదే తిరుగులేని అణుశక్తిగా ఉత్తర కొరియా ప్రకటించుకుంది. అలాగే అణ్వాయుధాల ఉత్పత్తితో పాటు ఇతర విధ్వంసపూరిత ఆయుధాల ఉత్పత్తిని పెంచాలని ఇటీవలే నిర్ణయం తీసుకుంది. తన అణ్వాయుధాల కోసం దాని డెలివరీ మెకానిజమ్‌లను వైవిధ్యపరచడానికి కూడా ప్రయత్నిస్తోంది. సోమవారం దాని ఉద్దేశించిన నీటి అడుగున అణు దాడి డ్రోన్ రెండవ విజయవంతమైన పరీక్షను నిర్వహించినట్లు పేర్కొంది. హేయిల్ అనే కొత్త ఆయుధ మొదటి పరీక్ష (అంటే కొరియన్‌లో సునామీ) గత వారంలో ప్యోంగ్యాంగ్ ఇటీవల అమెరికా-దక్షిణ కొరియా సైనిక విన్యాసాలకు ప్రతిస్పందనగా చెప్పారు. ఇది ఐదేళ్లలో అతిపెద్ద స్థాయిలో జరిగింది. కొత్త ఆయుధం సోమవారం తెల్లవారుజామున ఉత్తర హమ్‌గ్యోంగ్ ప్రావిన్స్‌లో లక్ష్యాన్ని పేల్చడానికి ముందు 41 గంటల 27 నిమిషాల పాటు 600 కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉన్న అనుకరణ మార్గాన్ని ట్రాక్ చేసిందని తెలిసింది.

ఈ పరీక్ష ఆయుధాల వ్యవస్థలో అన్ని వ్యూహాత్మక అర్హతలతో పాటు భద్రత, విశ్వసనీయతను రుజువు చేసిందని ప్యోంగ్యాంగ్ అధికారులు తెలిపారు. రష్యా కూడా ఇదే విధమైన ఆయుధాన్ని అభివృద్ధి చేసింది. అయితే అటువంటి ఆయుధాల కోసం అవసరమైన సంక్లిష్ట సాంకేతిక పరిజ్ఞానాన్ని స్వాధీనం చేసుకోవడం ఇంకా ఉత్తర కొరియాకు మించినది కావచ్చని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## రాహుల్‌పై కేసులకు అమెరికా ఆరా!



వాషింగ్టన్ - కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ కోర్టు కేసును అమెరికా గమనిస్తోందని, ప్రజాస్వామ్య సూత్రాలు, మానవ హక్కుల పరిరక్షణ పట్ల భాగస్వామ్య నిబద్ధతపై వాషింగ్టన్ భారత్‌తో సంప్రదిస్తోందని అమెరికా అధికారి తెలిపారు. 2019 క్రిమినల్ పరువు నష్టం కేసులో గాంధీకి మార్చి 23న సూరత్ కోర్టు రెండేళ్ల జైలు శిక్ష విధించింది. ఆ వెంటనే రాహుల్‌ను లోక్‌సభ సభ్యుడిగా అనర్హత వేటు పడింది. 'చట్టం, న్యాయ స్వాతంత్ర్యం పట్ల గౌరవం ఏ ప్రజాస్వామ్యానికైనా మూలస్తంభం. మేము భారతీయ న్యాయస్థానాల్లో రాహుల్ కేసు చూస్తున్నాం. భావప్రకటనా స్వేచ్ఛ సహా ప్రజాస్వామ్య విలువల పట్ల మా భాగస్వామ్య నిబద్ధతపై భారత ప్రభుత్వంతో చర్చిస్తూనే ఉన్నా'మని విదేశాంగ శాఖ డిప్యూటీ అధికార ప్రతినిధి వేదాంత్ పటేల్ సోమవారం విలేకరుల సమావేశంలో చెప్పారు.

## ప్రజాగ్రహానికి దిగొచ్చిన ఇజ్రాయేల్ ప్రధాని

జెరూసలేం - వివాదాస్పద న్యాయ పునర్నిర్మాణ ప్రణాళికలను తాత్కాలికంగా స్తంభింపజేస్తానని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు సోమవారం ప్రకటించారు. దేశవ్యాప్తంగా బంద్‌లు, ప్రదర్శనలు, సమ్మెలు ప్రజ్వరిల్లుతున్న నేపథ్యంలో ఆయన రాజీకి వచ్చినట్లు కనిపించారు. అరమరికలు లేని చర్చలకు అవకాశం కల్పిస్తూ పార్లమెంట్ (నెస్సెట్) విరామ సమయం వరకు వివాదాస్పద చట్టాన్ని నిలిపివేస్తున్నామని ఆయన తెలిపారు. దేశాన్ని ముక్కలు చేసేందుకు మైనారిటీ తీవ్రవాదులు ప్రయత్నిస్తున్నారని, అందుకే తాను సుతరాము అంగీకరించనని ఆయన స్పష్టంచేశారు. దేశాన్ని



అంతర్యుద్ధంలోకి నెట్టి సైన్యాన్ని కూడా ధిక్కరించేందుకు మైనారిటీ ఉగ్రవాదులు చేస్తున్న ప్రయత్నాలు ఘోరమైన నేరమని ఆయన వ్యాఖ్యానించారు.

## జపాన్ సముద్రంలో క్షిపణులు ప్రయోగించాం: రష్యా



మాస్కో - జపాన్ సముద్రంలో యాంటీ షిప్ క్షిపణులు పరీక్షించామని రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది. 100 కిలోమీటర్ల (60 మైళ్లు) దూరంలో ఉన్న ఒక మాక్ శత్రు యుద్ధనౌకపై రెండు పడవలు క్షిపణి దాడిని ప్రారంభించాయని మంత్రిత్వ శాఖ మంగళవారం తెలిపింది. రెండు మోస్కిట్ క్రూయిజ్ క్షిపణుల ద్వారా లక్ష్యాన్ని విజయవంతంగా ఛేధించినట్లు మంత్రిత్వ శాఖ తెలిపింది.

## పాక్‌లో ప్రాణాంతక ఔషధాల కొరత

కరాచీ - భారత్, చైనా, రష్యా యూరోపియన్ దేశాల నుంచి వ్యాక్సిన్‌లు, క్యాన్సర్ నిరోధక మందులు, చికిత్సల వంటి జీవసంబంధ ఉత్పత్తులను ఎక్కువగా పాకిస్థాన్ దిగుమతి చేసుకుంటుంది. సవరించిన 2018 ధరల విధానానికి అనుగుణంగా కష్టతరమైన కేసులపై మూడేళ్ల పరిమితిని సమీక్షించాలని డ్రగ్ దిగుమతిదారుల ప్రతినిధి సంఘం పాకిస్థాన్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ డిఆర్‌ఏపీ అధికారులను కోరింది. పాకిస్థాన్ ఔషధ నియంత్రణ అథారిటీ వివాదాస్పద ధరల విధానం, క్షీణిస్తున్న స్థానిక కరెన్సీ కారణంగా అప్పుల ఊబిలో కూరుకుపోయిన దేశంలో దిగుమతి చేసుకున్న ప్రాణాలను రక్షించే మందులకు తీవ్ర కొరత ఏర్పడిందని మీడియా నివేదికలు సోమవారం తెలిపాయి. ప్రస్తుతం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉన్న పాకిస్థాన్, అధిక బాహ్య రుణాలతో సతమతమవుతోంది. విదేశీ మారక నిల్వలు క్షీణిస్తున్నాయి. గతేడాది జూన్‌లో సంభవించిన విపత్తు వరదలు దేశంలోని మూడో వంతు ప్రజలను ముంచెత్తాయి. 33 మిలియన్లకు పైగా నిరాశ్రయులయ్యాయి. పాకిస్థాన్ ఆర్థిక వ్యవస్థకు 12.5 బిలియన్ డాలర్ల ఆర్థిక నష్టాన్ని కలిగించింది. మీడియా నివేదికల ప్రకారం, డాలర్-రూపాయి వ్యత్యాసం కారణంగా విక్రేతలు తమ సరఫరాలు నిలిపివేసిన తరువాత ప్రభుత్వ, ప్రైవేట్ ఆరోగ్య




సంరక్షణ సౌకర్యాలు దిగుమతి చేసుకున్న వ్యాక్సిన్‌లు, క్యాన్సర్ చికిత్సలు, సంతానోత్పత్తి మందులు, అనస్థీషియా గ్యాస్‌ల కొరతను ఎదుర్కొంటున్నాయి. సిరప్‌లు, మాత్రలు, ఇంజెక్షన్లు సహా చాలా మౌఖిక ఔషధాలు స్థానికంగా ఉత్పత్తి అవుతున్నప్పటికీ భారత్, చైనా, రష్యా, ఐరోపా దేశాలతో పాటు యు.ఎస్, టర్కీ నుంచొ వ్యాక్సిన్లు, క్యాన్సర్ నిరోధక మందులు, థెరపీల వంటి జీవసంబంధ ఉత్పత్తుల్లో మెజారిటీని దిగుమతి చేసుకుంటుంది. పాకిస్థాన్ ప్రస్తుతం దాని క్షీణిస్తున్న ఫారెక్స్ నిల్వలను పెంచుకోవడానికి ప్రయత్నిస్తోంది. గత వారం చైనా 500 మిలియన్ డాలర్లకు రీఫైనాన్స్ చేసిన తర్వాత 4.8 బిలియన్ డాలర్లుగా అంచనా వేశారు.

## కొండచరియలు కూలి ఏడుగురు మృతి

ఈక్వెడార్ - ఆండియన్‌లో భారీ వర్షాల కారణంగా సంభవించిన కొండచరియలు విరిగిపడటంతో కనీసం ఏడుగురు మరణించారు. 23 మంది గాయపడ్డారు. దాదాపు 50 మంది ఆచూకీ తెలియరాలేదు. రెస్క్యూ కార్మికులు శిథిలాలలో ప్రాణాలతో బయటపడిన వారి కోసం వెతుకుతున్నారు. కొన్ని ఇళ్లు పూర్తిగా భూమితో సమాధయ్యాయి.

చైతన్యరథం
https://www.telugudesam.org/



సౌందర్య సాధనాలతో తాత్కాలికంగా ఆకర్షణ పెరిగేది వాస్తవమే కానీ, వాడకం మితిమీరితే చర్మ సమస్యలు కొని తెచ్చుకున్నవాళ్లం అవుతాం. వీటి తయారీలో ఉపయోగించే రసాయనాలు ప్రతికూల ప్రభావాన్ని కలిగిస్తాయి.

# ఆ పంచ్ వెనుక కృషి, పట్టుదల



ఆడపిల్లగా ఈ ఆటను ఎంచుకున్న దగ్గర్నుంచీ ఈ సమాజం నుంచి ఎన్నో విమర్శల్ని ఎదుర్కొని తానీ స్థాయికి చేరిందంటే అందుకు కారణం.. ఆమె కృషి, పట్టుదల, సంయమనమే అని చెప్పచ్చు. బాక్సింగ్‌లోకి ప్రవేశించాలని ఉవ్విళ్లూరే మరెంతోమంది యువతులకు స్ఫూర్తిగా నిలవడమే తన కల అని చెబుతోంది పంచింగ్ క్వీన్ నిఖత్ జరీన్... 'నాకు చిన్నప్పట్నుంచి ఆటలంటే చాలా ఇష్టం. ఈ క్రమంలోనే రోజూ ఉదయాన్నే నిజామాబాద్ జిల్లా కలెక్టర్ ఆఫీస్ గ్రౌండ్‌కు అథ్లెటిక్స్ సాధన కోసం వెళ్లేదాన్ని. ఓ రోజు మా నాన్న ఫ్రెండ్ నా ప్రాక్టీస్‌ను దగ్గర్నుంచి గమనించారు. 'నిఖత్‌ను బాక్సింగ్ శిక్షణలో చేర్పించు.. ఏడాది తిరిగే లోగా తనను జాతీయ క్రీడాకారిణిగా తయారుచేస్తా..' అంటూ ఆయన నాన్నతో చెప్పారు. ఇలా 2009లో (13 ఏళ్ల వయసులో) నా బాక్సింగ్ ప్రయాణం ప్రారంభమైంది. నిజానికి మనం ఎంచుకున్న ఏ జర్నీ కూడా అంత సాఫీగా సాగదు. నా బాక్సింగ్ ప్రయాణం కూడా అంతే! చాలామంది 'బాక్సింగా? మగాళ్ల ఆట ఆడతావా?' అంటూ నన్ను నిరుత్సాహపరిచే ప్రయత్నం చేశారు. కొంతమంది సంప్రదాయవాదులు 'ముస్లిం అమ్మాయిలు పరదా చాటుకే పరిమితం కావాలి..' అంటూ వెనక్కు లాగేవారు. ఇలాంటి పరిస్థితుల్లో నాన్న నా వైపే నిలిచారు. 'అవన్నీ పట్టించుకోకు.. నీపై నువ్వు నమ్మకముంచు! ఎందుకంటే ప్రయత్నిస్తే ఏదీ అసాధ్యం కాదు..' అంటూ ప్రతి క్షణం నన్ను ప్రోత్సహించారు.

## సాధించాలన్న పట్టుదల ఎక్కువ!

అది బలమో, బలహీనతో తెలియదు కానీ.. నేను చిన్నతనం నుంచి చాలా మొండిదాన్ని. అనుకున్నది సాధించాలన్న పట్టుదల ఎక్కువ! పంచ్ అయినా, మాటైనా పడి ఉండే అలవాటు లేదు. నా ప్రతిభతోనే దాన్ని తిప్పి కొట్టాలని అనుకునేదాన్ని. అయితే నేను బాక్సింగ్ సాధన మొదలుపెట్టిన తొలినాళ్లలో నేనొక్కదాన్నే అమ్మాయిని.. అందరూ అబ్బాయిలే ఉండేవారు. దాంతో వాళ్లతోనే పోటీ పడాల్సి వచ్చేది. ఈ క్రమంలోనే వాళ్లిచ్చిన పంచ్‌ని తిప్పి కొట్టే సమయం కోసం వేచి చూసేదాన్ని. అంతేకానీ.. ఆటలో రాణించలేకపోతున్నానన్న అభద్రతా భావం ఎప్పుడూ నా దరి చేరనివ్వలేదు. ఈ పట్టుదల, పాజిటివిటీనే నన్ను ఈ స్థాయికి చేర్చాయనిపిస్తుంది.

'మహిళలే సాటి మహిళల్ని చైతన్యవంతుల్ని చేయగలరు' అంటుంటారు. ఈ విషయాన్ని నేను బలంగా నమ్ముతాను. ఈ సమాజం నుంచి విమర్శలు ఎదుర్కొన్న అనుభవంతో ఒక్క మాట చెప్తాను. ప్రతి ఒక్కరిలో ఏదో ఒక ప్రత్యేకత ఉంటుంది. దాన్ని పసిగట్టడమే కాదు.. ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగాలి. అప్పుడే ఏదైనా సాధ్యమవుతుంది. నన్నడిగితే.. ప్రతి మహిళా బాక్సింగ్ నేర్చుకోవడం అవసరమని చెప్తా. ఎందుకంటే అది క్రీడ మాత్రమే కాదు.. ఆత్మరక్షణ, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే ఆయుధం!

**ప్రశ్న సమాధానం**

## ప్రీ మెచ్యూర్ డెలివరీకి కారణాలివే..

మన చుట్టుపక్కల, మన ఇళ్లలోనో ఎక్కడ విన్నా ప్రసవం అయ్యారంటే ఎక్కువగా ప్రీ మెచ్యూర్ డెలివరీలే అవుతున్నాయి. అయితే దీనికి సంబంధించి ఆందోళనను ఎదుర్కొనే గర్భిణుల్లో నెలలు నిండకుండానే ప్రసవాలు జరిగే ప్రమాదముందని అమెరికాలోని యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా పరిశోధకుల అధ్యయనంలో తేలింది. డెలివరీకి గర్భిణి మానసిక స్థితి కచ్చితంగా ప్రభావితం చేస్తుందని వారు స్పష్టం చేశారు. "నలుగురిలో ఒకరు ఆందోళనను ఎదుర్కొంటారు. ప్రసవ సమయంలో తీవ్ర ప్రభావం చూపించవచ్చు. అమెరికాలోని డెన్వెర్, లాస్ ఏంజిలిస్ ప్రాంతాల్లో మొత్తం 196 మంది గర్భిణులపై అధ్యయనాన్ని నిర్వహించాం. వీరిలో తొలి, మూడో త్రైమాసికాల్లో ఆందోళన స్థాయులను పరిశీలించాం" అని పరిశోధకులు స్పష్టం చేశారు.

## పోషకాలతో పాటు జీర్ణశక్తిని పెంచే క్యారెట్ ఖీర్

**హెల్దీ ఫుడ్**

క్యారెట్‌తో ఎన్నో ఎన్నో పోషకాలు అందుతాయని అందరికీ తెలుసు. ముఖ్యంగా జీర్ణశక్తిని మరింతగా వృద్ధి చేస్తుందని డాక్టర్లు సలహాలు ఇస్తుంటారు. అయితే రొటీన్‌గా కాకుండా కొంచెం వెరైటీగా క్యారెట్‌తో ఖీర్‌ను చేస్తే అందరూ ఎంతో ఇష్టంగా తినేస్తారు. ఎలా చేయాలో చూద్దాం.

**కావాల్సిన పదార్థాలు**

ఒక కప్పు క్యారెట్ తురుము
1/2 లీటర్ పాలు, 2 టీ స్పూన్స్ నెయ్యి
100 గ్రాములు కోవా, ఒక కప్పు పంచదార, 25 గ్రాములు డ్రైఫ్రూట్స్
1/2 టీ స్పూన్ యాలకుల పొడి

స్టౌవ్ మీద బాణలి పెట్టి కొద్దిగా నెయ్యివేసి వేయించాలి. నెయ్యి కాగిన తర్వాత డ్రైఫ్రూట్స్ వేసి ఉడికించి, పక్కన పెట్టాలి. అలాగే క్యారెట్ తురుమును కూడా చేయాలి. తర్వాత బాణలిలో కొద్దిగా పాలు పోసి మరిగించుకోవాలి. పాలు మరుగుతుండగానే అందులో కోవా కలుపుతూ వుండాలి. అలా పాలను 10 నిముషాలు ఉడికించిన తర్వాత అందులో వేయించి ఉంచిన క్యారెట్ తురుమును, పంచదార వేసి మిక్స్ చేస్తూ మరో 10 నిమిషాలు వేయించాలి. ఇలా వేడి చేసిన అనంతరం క్రిందకు దించేముందు ఇదివరకు వేయించిన డ్రైఫ్రూట్స్‌తో గార్నిష్ చేసుకోవాలి. అంతే క్యారెట్ ఖీర్ రెడీ.



**హెల్ప్ డెస్క్**

## కాబోయే అమ్మలూ ఆహార జాగ్రత్తలు తప్పనిసరి

సాధారణంగా గర్భం దాల్చాక పోషకాహారం మీద దృష్టి పెడుతుంటారు. కానీ వాస్తవానికి ముందే అంటే అండం విడుదలై ఫలదీకరణం చెందిన మొదటి 15 రోజుల్లోనే బిడ్డ శరీర నిర్మాణానికి సంబంధించిన బ్లూప్రింట్ మొత్తం తయారవుతుంది. అంటే ముందు నుంచే బరువు, ఆహారం విషయంలో జాగ్రత్త తీసుకోవాలి. అప్పుడే కాబోయే అమ్మ ఆరోగ్యంగా ఉండటమే కాకుండా బిడ్డ ఎదుగుదలకూ పోషకాలను అందించగలదు. అంతేకాదు, తన శరీరంలో శక్తి నిల్వలు పెంచుకోవడమూ చాలా అవసరం. బీఎమ్ఐ 18 కంటే తక్కువగా ఉన్నప్పుడు చాలా తక్కువ బరువుగా నిర్ధారిస్తారు. కాబట్టి గర్భం దాల్చాలనుకునే మహిళ ఎత్తుకు తగిన బరువు ఉండాలి. ఇలాంటివాళ్లు తమ ఆహారంలో మాంసకృత్తులు, ఇనుము, ఫోలిక్ యాసిడ్, విటమిన్లు, జింక్, ఒమేగా-3 కొవ్వుల్ని తీసుకోవాలి.

చైతన్యరథం

https://www.telugudesam.org/

## చిత్రం



సామ్ ముందుగా 'శాకుంతలం' చేయనని గుణశేఖర్‌కు చెప్పిందట. శకుంతలలా తనలో తేజస్సు, టీవీ కనిపించవని భావించినట్లు తెలిపింది. అందుకే మొదటి ఈ సినిమాను చేయనని గుణశేఖర్‌కు చెప్పినట్లు సామ్ వెల్లడించింది.



### 62

అజిత్ కుమార్ ప్రస్తుతం ఏకే 62 వర్కింగ్ టైటిల్‌తో సినిమా చేస్తున్నాడని తెలిసిందే. ఈ చిత్రం రెగ్యులర్ షూటింగ్ మే నుంచి షురూ కానుందట.



### కొత్త ప్రయాణం కోసం ఎదురు చూస్తున్నా...

శ్రుతి కథా రచయితగా మరో కొత్త ప్రయాణం ప్రారంభించేందుకు ఆసక్తిగా ఎదురు చూస్తోందట. ఈ విషయాన్ని తనే స్వయంగా వెల్లడించింది. "కథ చెప్పే కళకు నేనెప్పుడూ అభిమానినే. ప్రేక్షకులకు కనెక్ట్ అయ్యేలా స్క్రిప్ట్‌ను రూపొందించడం నా కల. చిత్ర పరిశ్రమలో కొత్త ప్రయాణం కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నా, త్వరలోనే అధికారికంగా ప్రకటించే అవకాశముంది" అని చెప్పుకొచ్చింది శ్రుతిహాసన్. ఆమె మాటల్ని బట్టి చూస్తే తనిప్పటికే ఓ కథ సిద్ధం చేసుకున్నట్లు అర్థమవుతోంది. శ్రుతిహాసన్‌లో మంచి నటితో పాటు అద్భుతమైన గాయని ఉన్న సంగతి తెలిసిందే. అంతేకాదు స్వయంగా పాటలు రాయడంతో పాటు వాటికి బాణీలు కట్టి మెప్పిస్తుంటుంది. తనలోని ఈ కోణాలన్నింటినీ ఇప్పటికే ప్రేక్షకులకు పరిచయం చేసింది. శ్రుతి ప్రస్తుతం తెలుగులో ప్రభాస్‌తో కలిసి 'సలార్'లో నటిస్తోంది. 'ది ఐ' అనే హాలీవుడ్ చిత్రం చేస్తోంది.




### పొలిటికల్ 'గేమ్ చేంజర్'గా రామ్‌చరణ్

రామ్‌చరణ్ కథానాయకుడిగా శంకర్ దర్శకత్వంలో తెరకెక్కిస్తున్న పాన్ ఇండియా చిత్రానికి 'గేమ్ చేంజర్' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్‌రాజు, శిరీష్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సోమవారం హీరో రామ్‌చరణ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని టైటిల్‌ను ప్రకటించడంతో పాటు ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు. సామాజిక ఇతివృత్తాలను భారీ కమర్షియల్ హంగులతో జనరంజకంగా తీర్చిదిద్దడంలో దిట్ట దర్శకుడు శంకర్. ఈ సినిమా కూడా రాజకీయ, సామాజిక అంశాల కలబోతగా ఉంటుందని చెబుతున్నారు. ఇందులో రామ్‌చరణ్ ద్విపాత్రాభినయంలో కనిపించనున్నారు.

## క్రీడలు

ఇండియన్ ప్రీమియర్ లీగ్ మార్చి 31 నుంచి మొదలు కాబోతుంది.



### బాక్సర్ నిఖత్‌కు మహీంద్రా థార్

వరుసగా రెండో ఏడాది ప్రపంచ బాక్సింగ్ ఛాంపియన్‌గా నిలిచిన నిఖత్ జరీన్‌కు మహీంద్రా అండ్ మహీంద్రా సంస్థ తమ కారు 'థార్'ను అందించింది. ఈ సారి ఛాంపియన్‌షిప్స్‌లో 50 కేజీల విభాగంలో విశ్వవిజేతగా నిలిచిన నిఖత్.. 'మహీంద్రా ఎమర్జింగ్ బాక్సింగ్ ఐకాన్' అవార్డునూ గెలుచుకుంది. "ఎదురన్నదే లేని నిఖత్ భారత క్రీడా చరిత్రలో కొత్త అధ్యాయాన్ని లిఖించింది. మహీంద్రా ఎమర్జింగ్ బాక్సింగ్ ఐకాన్‌గా నిలిచిన ఆమెకు అభినందనలు. ఆమె అద్భుతమైన ఘనతలకు గాను కొత్త థార్ కారును అందిస్తున్నాం" అని మహీంద్రా ఆటోమోటివ్ ట్వీట్ చేసింది.

#### నేటి మ్యాచ్‌లు

బంగ్లాదేశ్ x ఐర్లాండ్
(మ.1.30 నుంచి)

# మరో రెండు రోజుల్లో ఐపీఎల్..
# చెన్నై బలం బలగం అతడే



అభిమానులంతా ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఐపీఎల్ 16వ సీజన్‌కు శుక్రవారం తెరలేవనుంది. మూడేండ్లుగా కొవిడ్-19 కారణంగా కొన్ని వేదికలకే పరిమితమైన ఐపీఎల్.. ఈ సారి పాత పద్ధతిలో ప్రేక్షకులను అలరించనుంది. లీగ్‌లోని మొత్తం 10 జట్లు 14 మ్యాచ్‌ల చొప్పున ఆడనుండగా.. అందులో ఏడు మ్యాచ్‌లు హోంగ్రౌండ్‌లో మిగిలినే ఏడు మ్యాచ్‌లు ప్రత్యర్థి వేదికలపై జరుగనున్నాయి. ఈ నేపథ్యంలో ఐపీఎల్లో విజయవంతమైన జట్లలో ఒకటిగా గుర్తింపు సాధించిన చెన్నై సూపర్ కింగ్స్ గత సీజన్‌లో పెద్దగా ఆకట్టుకోలేకపోయింది. మెగాలీగ్ ఆరంభానికి ముందు చెన్నై జట్టు బలాబలాలపై ఓ కన్నేద్దాం... సీజన్‌తో సంబంధం లేకుండా లీగ్ ప్రారంభమైనప్పటి నుంచి హాట్ ఫేవరెట్‌గా కొనసాగుతున్న చెన్నై సూపర్ కింగ్స్‌కు సారథి మహేంద్ర సింగ్ ధోనీనే అతిపెద్ద బలం. నిరుడు రవీంద్ర జడేజాకు జట్టు పగ్గాలు అప్పగించినా.. అది పెద్దగా కలిసి రాకపోవడంతో తిరిగి మహీనే జట్టుకు నాయకత్వం వహిస్తున్నాడు. ఇంగ్లండ్ స్టార్ ఆల్‌రౌండర్ బెన్ స్టోక్స్, మొయిన్ అలీ రూపంలో చెన్నైకి ఆల్‌రౌండర్ల బలం దండిగా ఉంది. మరి ఈ సీజన్‌తో ఆటకు రిటైర్మెంట్ ప్రకటిస్తాడని భావిస్తున్న 41 ఏండ్ల ధోనీ జట్టును ఎలా నడిపిస్తాడో చూడాలి. అనుభవజ్ఞులు, యువకుల కలయికతో చెన్నై పేపర్‌పై పటిష్ఠంగా కనిపిస్తున్నది. ఈ సీజన్ నుంచి ఐపీఎల్ నిబంధనల్లో అనేక మార్పులు చోటు చేసుకోగా.. ఇంపాక్ట్ ప్లేయర్, టాస్ తర్వాత ప్లేయింగ్ ఎలెవన్ ప్రకటించడం వంటి అంశాలను ధోనీ ఎలా వినియోగించుకుంటాడనేది ఆసక్తికరం.బ్యాటింగ్‌లో చెన్నైకి పెద్దగా ఇబ్బందులు లేకున్నా.. పేస్ బౌలర్ల గాయాలు ఆ జట్టును ఆందోళన పరుస్తున్నాయి. గాయం కారణంగా ముఖేశ్ చౌదరీ లీగ్‌కు దూరం కాగా.. గాయం నుంచి కోలుకొని పునరాగమనం చేయనున్న దీపక్ చాహర్ పూర్తి స్థాయిలో కోలుకోలేదని సమాచారం.

# కష్టపడే వారికే ఛాన్స్.. 'ఫోటో' నాయకులకు కాలం చెల్లు

- టీడీపీ పొలిట్ బ్యూరోలో నిర్ణయాలు





తెలుగుదేశం పుట్టకముందు, పుట్టాక రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా ప్రజలకు కలిగిన మేలు, తెలుగుజాతికి ఒనగూరిన వైభవం గురించి నేటియువతకు తెలిసేలా టీడీపీ కార్యక్రమాలు. పొలిట్ బ్యూరో సమావేశంలో 17 అంశాలపై చర్చించాము. మహానాడునిర్వహణ, ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు, మేనిఫెస్టో రూపకల్పనకోసం కమిటీలు ఏర్పాటుచేశాం. మే లో జరిగే మహానాడుకి రాజమహేంద్రవరం వేదిక కానుంది.

**కింజరాపు అచ్చెన్నాయుడు (టీడీపీ ఏపీ అధ్యక్షులు)**

■ "నేడు జరిగిన పొలిట్ బ్యూరోసమావేశంలో 3గంటలపాటు 17 అంశాలపై చర్చించాము. 13 ఆంధ్రప్రదేశ్ అంశాలు, 4 తెలంగాణ అంశాలపై సమగ్రంగా చర్చించాము.

■ పొలిట్ బ్యూరోలో 3 కమిటీలు ఏర్పాటుచేశాం. 1.మేలో జరిగే మహానాడు నిర్వహణకు సంబంధించి. 2.శతజయంతి ఉత్సవాల నిర్వహణ కమిటీ. 3.తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టో రూపకల్పన కమిటీ. ఆ కమిటీ ఏపీలోని అన్నిప్రాంతాల్లో తిరిగి, ప్రజల అభిప్రాయాలు, ఆలోచనలు తెలుసుకున్నాకే పనిచేస్తుంది.

■ ఉభయ తెలుగురాష్ట్రాల్లో బాబూ జగజ్జీవన్ రామ్ విగ్రహాల్ని భారీస్థాయిలో ఏర్పాటుచేయాలని రెండురాష్ట్రప్రభుత్వాల్ని డిమాండ్ చేస్తున్నాం. ప్రభుత్వాలు దీనిపై స్పందించకుంటే, బడుగులపక్షాన పోరాడిఅయినా టీడీపీ సాధిస్తుందని తెలియచేస్తున్నాం.

■ తెలుగుదేశం ఆవిర్భవించి రేపటికి 41 ఏళ్లు అవుతున్న సందర్భంగా, టీడీపీ ఆవిర్భావానికి పూర్వం తెలుగుజాతి ఎలాఉంది.. తెలుగుదేశం పుట్టాక తెలుగుజాతి గౌరవం ఎలా పెరిగిందనే దానిపై చర్చించాము.

■ తెలుగుదేశం పుట్టకముందు ప్రజలు కేవలం ఓట్లేసే యంత్రాలుగా ఉండేవారు. సామాజికన్యాయం మచ్చుకైనా కనిపించేదికాదు. అధికారం కొందరిచేతుల్లోనే ఉండేది. తెలుగుదేశం జెండా వచ్చాకే ప్రజలు ఆర్థికంగా, సామాజికంగా వృద్ధిచెందారు.

■ ఇప్పుడు చాలామంది చెబుతున్న 'సంక్షేమం' పుట్టిందే తెలుగుదేశం వ్యవస్థాపకులు, స్వర్గీయ నందమూరి తారకరామారావు గారి మేధస్సునుంచి. టీడీపీప్రభుత్వం ఏర్పడ్డాకే ఉమ్మడిరాష్ట్రంలో అభివృద్ధికి బాటలుపడ్డాయి. దశాబ్దాల నుంచి ప్రజల్ని పట్టిపీడిస్తున్న అనేకసమస్యలకు తెలుగుదేశం పరిష్కారం చూపింది

■ మహిళలకు ఆస్తిలో సమానహక్కు, రూ.2లకే కిలోబియ్యం, పక్కాఇళ్లు, కట్టుకోవడానికి బట్ట, వంటి అనేక కార్యక్రమాలకు తెలుగుదేశం శ్రీకారం చుట్టింది.

■ 41 సంవత్సరాల తెలుగుదేశం పార్టీ ప్రస్థానం గురించి నేటియువతకు తెలియాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. అందుకోసం తెలుగుదేశం పార్టీ చరిత్రను ప్రతివ్యక్తికి, ప్రతి ఇంటికీ తీసుకెళ్లాలని నిర్ణయించాము.

■ పేదలే దేవుళ్లు - సమాజమే దేవాలయం అనే నినాదం నుంచి తెలుగుదేశం పుట్టింది. పేదల్ని అన్నివిధాలా అన్నిరంగాల్లో సమానంగా ఉండేలా చేయడమే టీడీపీ లక్ష్యం. బలహీనవర్గాలు, హరిజ, గిరిజనులు, మహిళలు, మైనారిటీలు, యువతపై ప్రధాన దృష్టిపెట్టి, వారి ప్రాధాన్యతను గుర్తించి, పార్టీపనితీరులో వారిని కీలక భాగస్వాముల్నిచేస్తాం.

■ కష్టపడే ప్రతిఒక్కరికీ అవకాశమిచ్చి, వారిసేవల్ని ఉపయోగించుకుంటాం. పైరవీలుచేసేవారికి, ఫోటోగ్రఫిక్



నాయకత్వానికి తావులేకుండా పార్టీని బలోపేతంచేస్తాం.

■ తెలుగుదేశం పార్టీ వచ్చేఎన్నికల్లో 40శాతం స్థానాలు యువతకు కేటాయించాలని తీర్మానించింది. ఇదే ప్రధానమైన అంశంగా నిలవనుంది.

■ 41 సంవత్సరాల తెలుగుదేశంపార్టీ, ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలపై ఒకకమిటీని కూడా నియమించాము. ఎల్లుండి నుంచి మే28 వరకు ఉభయతెలుగురాష్ట్రాల్లో, ఇతరరాష్ట్రాలు, దేశాల్లో 100 సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించాము.

■ తెలుగువారు ఉన్నప్రతిచోట ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు ఘనంగా, అంగరంగ వైభవంగా నిర్వహించేలా ప్రణాళికలు వేశాము.

■ ఈ సందర్భంగా కేంద్రప్రభుత్వాన్ని, ప్రధానిమోదీని అభినందిస్తూ తీర్మానంచేశాము. ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల సందర్భంగా ఎన్టీఆర్ ముఖచిత్రంతోకూడిన 100రూపాయల నాణేన్ని విడుదలచేసినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ, పార్టీ జాతీయ అధ్యక్షులవారు ప్రధానికి లేఖరాస్తారు.

■ ఏపీలో జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు, ఎమ్మెల్యేకోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ ఘనవిజయం సాధించింది. టీడీపీని గెలిపించిన ప్రతిఒక్కరికీ పేరుపేరునా హృదయపూర్వక కృతజ్ఞతలు చెబుతున్నాం.

■ ఆత్మప్రబోధానుసారం ఓటేయాలని టీడీపీఅధినేత చంద్రబాబుకోరారు. దానిపై ఏపీ ముఖ్యమంత్రి జగన్, అతని పేటీఎం బ్యాచ్ పిచ్చిపిచ్చిగా మాట్లాడుతోంది. మంత్రులు మతిభ్రమించి మాట్లాడుతున్నారు. టీడీపీ నుంచి తీసుకున్న 4గురు ఎమ్మెల్యేలకు జగన్ ఎంతిచ్చాడో చెప్పాలని డిమాండ్ చేస్తున్నాం.

■ యువతకోసం, యువతగొంతుకై సాగుతున్న యువగళం పాదయాత్ర విజయవంతంగా జరుగుతోంది. దానిపై కూడా పొలిట్ బ్యూరోసమావేశంలో చర్చించాము.

■ ఆంధ్రప్రదేశ్ లో స్వేచ్ఛగా మాట్లాడే హక్కుని కాలరాస్తూ, అక్కడి సైకో ప్రభుత్వం జీవోనెం -1 తీసుకొచ్చింది. ప్రతిపక్షనేతలు, ప్రజలు, మీడియా ఎవరూ తనను ప్రశ్నించకూడదన్న అక్కసుతో జగన్మోహన్ రెడ్డి తీసుకొచ్చిన జీవోను తీవ్రంగా ఖండిస్తున్నాం.

■ జగన్మోహన్ రెడ్డి తప్పు ఒప్పుకొని లెంపలేసుకొని జీవోనెం-1 వెంటనే వెనక్కు తీసుకోవాలని టీడీపీ పొలిట్ బ్యూరో విభాగం డిమాండ్ చేస్తోంది.

■ అకాలవర్షాలకు దెబ్బతిన్న ఆంధ్రప్రదేశ్ రైతాంగాన్ని అక్కడిప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. ఇటీవల పెద్దవర్షాలు కురిసి విపత్తువచ్చినా ముఖ్యమంత్రి ఇప్పటికీ రైతులముఖం చూడలేదు. అకాలవర్షాలకు నష్టపోయిన రైతుల్ని తక్షణమే ఆదుకోవాలని కూడా టీడీపీ పొలిట్ బ్యూరో డిమాండ్ చేస్తోంది.

■ 2014-19 మధ్యన ఆంధ్రప్రదేశ్ ఇరిగేషన్ రంగానికి స్వర్ణయుగం. జగన్ వచ్చాక ఒక్క ప్రాజెక్ట్ పని కూడా జరగడంలేదు. ప్రధానమైన పోలవరాన్ని పూర్తిగా నాశనంచేశారు. ప్రాజెక్టులపై దృష్టిపెట్టాలని ఏపీ ముఖ్యమంత్రిని కోరుతున్నాం.

■ ఏపీలో విద్యుత్ ఛార్జీలు విపరీతంగా పెంచారు. పెట్రోల్, డీజిల్ ధరలు, చెత్తపన్నులు, మరుగుదొడ్లపన్ను, ఇతరత్రాపన్నుల పెంపుతో ప్రజల్ని పీల్చిపిప్పిచేస్తున్నారు. వాటిపై కూడా చర్చించాము.

■ ఏపీ ముఖ్యమంత్రి 4ఏళ్లలో 10లక్షలకోట్ల అప్పుచేశాడు. ప్రజలపై లక్షా25వేలకోట్ల పన్నులభారం మోపాడు. మొత్తం రూ.11లక్షల25వేలకోట్లలో ప్రజలకు బటన్ నొక్కుడు ద్వారా రూ.లక్షా80వేలకోట్లు ఇచ్చామని జగన్ చెబుతున్నాడు. మరి మిగతా సొమ్ము ఎటుపోయింది.. ఏమైందంటే అతనివద్ద, అతనిప్రభుత్వం వద్ద సమాధానం లేదు. అధికారంలోకి వచ్చిన నాలుగేళ్లలో ఎక్కడా చిన్నరోడ్డుకూడా వేయలేదు. డబ్బంతా ఎటుపోయిందో చెప్పరు.

■ జగన్మోహన్ రెడ్డి ధనదాహానికి ఏపీ వదిలి వెళ్లిపోయిన పరిశ్రమలే ఎక్కువ. అమర్ రాజా బ్యాటరీస్, కియా అనుబంధసంస్థలు, జాకీపరిశ్రమ వంటివిఎన్నో ఏపీకి గుడ్ బై చెప్పాయి. విశాఖలో ఇన్వెస్టర్స్ సమ్మిట్ అని జగన్ యువతను మోసగించడానికి చూశాడు. దానివల్ల ఎలాంటి ఉపయోగం ఉండదని ప్రజలకు అర్థమైంది.

■ ఏపీలోని ఉద్యోగులు, ఉపాధ్యాయులు టీడీపీప్రభుత్వంలో హక్కులకోసం పోరాడారు. కానీ జగన్ ప్రభుత్వంలో 1వ తేదీన జీతాలు ఇవ్వాలని ధర్నాలుచేస్తున్నారు. టీడీపీ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు అండగా ఉండి, వారిసమస్యల పరిష్కారానికి ప్రభుత్వంపై పోరాడుతుంది.

■ ఏపీలో తలపెట్టిన 'బాదుడేబాదుడు', 'ఇదేంఖర్మ-మన రాష్ట్రానికి' కార్యక్రమాలు విజయవంతం అయ్యాయి. ఏప్రియల్ నెలాఖరునాటికి ఇదేంఖర్మ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా పూర్తిచేయాలని నిర్ణయించాము.

■ ప్రతి రెండుసంవత్సరాలకు రూ.100లకు టీడీపీ క్రియాశీలసభ్యత్వనమోదు చేపడుతున్నాం. ఇకపై కేవలం రూ.5వేలకే పార్టీ శాశ్వతసభ్యత్వం ఇవ్వాలని నిర్ణయించాము.

■ స్వర్గీయ ఎన్టీఆర్ పార్టీ పెట్టినప్పటినుంచి పార్టీపై అభిమానంతో వచ్చే విరాళాలతోనే కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. ఆ క్రమంలో పార్టీకి విరాళాలు ఇవ్వాలని ఆహ్వానిస్తున్నాం. టీడీపీని అభిమానించే ప్రతి ఒక్కరూ విరాళాలు ఇచ్చేందుకు ఒక వాట్సాప్ గ్రూప్ ను సిద్ధంచేశాం. దానివివరాలు త్వరలోనే తెలియచేస్తాం.

■ ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుంటేనే ప్రజలు, పార్టీలు, రాజకీయాలు మనగలుగుతాయి. ఆక్రమంలో ఎన్నికల సమయంలో టీడీపీ ఎవరితో పొత్తుపెట్టుకుంటుందో పార్టీ అధ్యక్షులవారు నిర్ణయం తీసుకుంటారు.

■ జగన్మోహన్ రెడ్డి ఫలానావారు ఫలానావారికి ఓటేశారని ఎలాచెబుతాడు? సీక్రెట్ ఓటింగ్ విధానంలో ఎవర్ని తప్పుపడతారు? ఆత్మప్రబోధానుసారం వేసిన ఓట్లు ఎవరికి పడ్డాయో, సజ్జలైనా, జగన్ అయినా ఎలాచెబుతారు? తొలిఓటు వేసింది జగనే కాబట్టి, తానే మైమరిచిపోయి ప్రతిపక్షానికి ఓటేశాడేమో!

■ వైసీపీఎమ్మెల్యేలు చేరడానికి సిద్ధంగా ఉన్నా, మేం చేర్చుకోవడానికి ఆలోచించాలి కదా! ప్రత్యేకహోదా తీసుకురావడానికి, మెడలు వంచడానికే

16లో

# కష్టపడే వారికే ఛాన్స్ .. 'ఫోటో' నాయకులకు కాలం చెల్లు



(15వ పేజీ తరువాయి)
జగన్ ఢిల్లీ వెళ్తున్నాడు అని చెబుతున్నాడు.. దానిపై ఆయనే సమాధానంచెప్పాలి. ఎప్పుడు ఢిల్లీ వెళ్లినా నోరెత్తకుండా వెనుదిరిగి వచ్చేస్తున్నాడు. మేం అధికారంలో ఉన్నప్పుడు హెూదా సాధించడానికి గట్టిగానే ప్రయత్నించాం. దానికోసమే అప్పుడు కేంద్రంతో తెగదెంపులు చేసుకున్నాం."

**90 నియోజకవర్గాల్లో ప్రజాసమస్యల పరిష్కారమే ధ్యేయంగా 'ఇంటింటికీ తెలుగుదేశం' కార్యక్రమం నిర్వహిస్తున్నాం : కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ (టీడీపీ తెలంగాణ అధ్యక్షులు)**

■ "41 వసంతాల వేడుకలతో పాటు, ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల నిర్వహణపై పొలిట్ బ్యూరోసమావేశంలో చర్చించాము. వాటితో పాటు ఇటీవల కురిసిన అకాలవర్షాలకు తెలంగాణరైతులకు జరిగిన నష్టం, పెరిగినధరలు, కట్టినఇళ్లను పేదలకు ఇవ్వకపోవడం, ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంపై ప్రజల అభిప్రాయాలను చర్చించాము.

■ తెలంగాణలో 119 నియోజకవర్గాలుంటే, 90 నియోజవర్గాల్లో ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం నిర్వహిస్తున్నాం. ప్రజాసమస్యలపై ప్రధానంగా చర్చించాము.

■ ప్రజల్ని కలిశాక, వారినుంచి వచ్చే స్పందననుబట్టి, టీడీపీ భవిష్యత్ కార్యక్రమాలు ఉంటాయి.

■ ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల్లో భాగంగా 17 పార్లమెంట్ నియోజకవర్గాల్లో సమావేశాలు పెట్టాలని నిర్ణయించాము. ఎక్కడికక్కడ ఆయాపార్లమెంట్ అధ్యక్షుల నాయకత్వంలో సమావేశాలు నిర్వహిస్తాం."

**రెండు తెలుగురాష్ట్రప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలు విస్మరించి, ప్రజల విశ్వాసంకోల్పోయాయి. : కాలవ శ్రీనివాసులు (టీడీపీ పొలిట్ బ్యూరోసభ్యులు)**

■ "రెండుతెలుగురాష్ట్రాల్లోని ప్రభుత్వాలు ప్రజల విశ్వాసంకోల్పోయి, ప్రజలికిచ్చిన హామీలు అమలుచేయకుండా ఎలా వారినివంచిస్తున్నాయో దానిపై ప్రధానంగా పొలిట్ బ్యూరో సమావేశంలో చర్చించాము.

■ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రెండుగా విడిపోయాక, విభజనచట్టంప్రకారం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుచేయడంలో ఇద్దరు ముఖ్యమంత్రులు విఫలమయ్యారు. ప్రధానంగా ఏపీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రత్యేకహెూదా సాధించడంలో ఘోరంగా విఫలమయ్యాడు.

■ ఎన్నికల్లో దానిపేరుచెప్పి, యువతనునమ్మించి, వారిఓట్లుకొల్లగొట్టి జగన్ అధికారంలోకి వచ్చాడు. ప్రత్యేకహెూదాతోపాటు, కేంద్రంనుంచి రావాల్సిన ఆర్థికసాయాన్నిపైసాకూడా రాబట్టుకోలేకపోయాడు. విశాఖస్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు తలఊపాడు.

■ నీటిపారుదలరంగంలో 4ఏళ్లలో జగన్ కనీసం రూ.15వేలకోట్లుకూడా ఖర్చుపెట్టలేదు. ఏపీకి గుండెకాయ అయిన పోలవరాన్ని బ్యారేజ్ స్థాయికి మారుస్తూ, జగన్ తీసుకున్న నిర్ణయం ఆ రాష్ట్ర భవిష్యత్ కు గొడ్డలిపెట్టు అనే చెప్పాలి. అలానే రాయలసీమను ఎడారిగా మార్చే ఎగువభద్ర ప్రాజెక్ట్ నిర్మాణాన్ని అడ్డుకోలేకపోతున్నాడు. బచావత్ ట్రిబ్యునల్ తిరస్కరించిన ప్రాజెక్ట్, బ్రిజేష్ కుమార్ ట్రైబ్యునల్ ఆమోదంలేని ప్రాజెక్ట్ అయిన అప్పర్ భద్ర ప్రాజెక్ట్ ను కర్ణాటక ప్రభుత్వం 70, 80 టీఎంసీల సామర్థ్యంతో తుంగభద్రనదిపై నిర్మిస్తుంటే, జగన్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాడు. ఒక్కరోజు కూడా తనపార్టీ ఎంపీలతో ఆ అంశం గురించి పార్లమెంట్లో ప్రస్తావించలేకపోయాడు. జగన్మోహన్ రెడ్డి అవినీతి, స్వార్థం వల్ల ఆంధ్రప్రదేశ్ ఇప్పటికే 40ఏళ్లు వెనక్కు వెళ్లింది.

■ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఉభయతెలుగురాష్ట్రాల్లో వాడవాడలా ఘనంగా నిర్వహించాలని కూడా టీడీపీ పొలిట్ బ్యూరో నిర్ణయించింది."

**రైతులకోసం నిబంధనలు పక్కనపెట్టాలని, రైతాంగాన్ని ఆదుకోవడానికి రెండురాష్ట్ర నాయకత్వం యుద్ధప్రాతిపదికన అడుగేయాలని డిమాండ్ చేస్తున్నాం : రావుల చంద్రశేఖర్ రెడ్డి (టీడీపీ పొలిట్ బ్యూరోసభ్యులు)**

■ "ఉభయ తెలుగురాష్ట్రాల్లో రైతులు ప్రధానంగా నష్టపోయారు..పోతున్నారు. కరోనా సమయంలో వ్యవస్థలన్నీ స్తంభించిన రైతాంగం పనిచేసింది. దేశాన్ని నిలబెట్టే రైతాంగమే ఇప్పుడు దీనావస్థలో ఉందనిచెప్పడానికి చింతిస్తున్నాం. కేంద్ర,రాష్ట్రప్రభుత్వాలు.. ఏప్రభుత్వమైనా సరే, రైతుల్ని విడిచి నిబంధనలపేరుతో రాజకీయాలు చేయొద్దని మనవిచేస్తున్నాం. అన్నదాతల్ని ఆదుకోవడానికి యుద్ధప్రాతిపదికన అడుగు ముందుకేయాలని అన్నిప్రభుత్వాల్ని కోరుతున్నాం.

■ రైతులకోసం కాలంచెల్లిన నిబంధనలు పక్కనపెట్టాలని డిమాండ్ చేస్తున్నాం. పంటనష్టం అంచనాలకు సంబంధించి అనుసరిస్తున్న విధానం కాలంచెల్లిందే. దాన్ని పూర్తిగా మార్చాలని, రైతుల్లో భరోసా నింపేలా అమలుచేయాలని టీడీపీ పొలిట్ బ్యూరోసమావేశంలో నిర్ణయించాము.

■ ఉమ్మడి రాష్ట్రాన్ని విభజిస్తున్నప్పుడు కేంద్రం రెండురాష్ట్రాలకు ఇచ్చిన హామీలను అమలుచేయడంలో విఫలమైంది. బయ్యారం ఉక్కుఫ్యాక్టరీ, ఖాజీపేట రైల్ కోచ్ పరిశ్రమ, గిరిజనవిశ్వవిద్యాలయం, వెనుకబడినప్రాంతాలకు నిధులు, తెలంగాణప్రభుత్వ హామీలైన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు, మూడెకరాలభూమి, రిజర్వేషన్లు, నిరుద్యోగులకు రూ.3వేల భృతి హామీలపై కూడా చర్చించాము.

■ తెలంగాణ సమస్యల్లో ఇప్పటిప్రభుత్వం ఇచ్చిన హామీలనే ప్రధానంగా చర్చించబోతున్నాం. ప్రభుత్వంపై ఒత్తిడితెచ్చేలా మరింత వినూత్నంగా కొత్తకార్యక్రమాలు చేపట్టబోతున్నాం.

■ రేపు ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ లోజరిగే పార్టీ ఆవిర్భావదినోత్సవం సభలో అధ్యక్షుల వారి ప్రసంగం చాలా కీలకంకానుంది. రేపటి కార్యక్రమానికి మీడియా మిత్రులకు హృదయపూర్వక ఆహ్వానం పలుకుతున్నాం.

■ టీ.ఎస్.పీ.ఎస్సీ పేపర్ లీక్ వ్యవహారంపై సమగ్రమైన దర్యాప్తు జరిపి, దోషులెవరైనా సరే కఠినంగా శిక్షించాలని టీడీపీ మొదట్లోనే డిమాండ్ చేసింది. విద్యార్థులు, యువత జీవితాలు డోలాయమానస్థితిలో ఉన్నాయి. దాన్ని అంతఆషామాషీగా వదిలేస్తామంటే ఊరుకోం."

# థాంక్స్ టు నరేంద్ర మోదీ

(మొదటిపేజీ తరువాయి)
సంబంధించి పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు, ప్రధానికి లేఖ రాశారు. దాదాపు మూడు గంటలపాటు జరిగిన పొలిట్ బ్యూరో సమావేశంలో ఆంధ్రప్రదేశ్ కు సంబంధించి 13, తెలంగాణకు సంబంధించి 4 అంశాలపై చర్చ జరిపి వేర్వేరు తీర్మానాలు ఆమోదించారు. సమావేశంలో మూడు ప్రధాన అంశాలపై కమిటీలు వేసి కీలక నిర్ణయం తీసుకున్నారు. మేలో జరుగనున్న మహానాడు నిర్వహణ, ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల నిర్వహణ, పార్టీ మేనిఫెస్టో రూపకల్పన లకు వేర్వేరుగా కమిటీలు నియమించి, రాష్ట్రమంతా తిరిగి ప్రజల నుంచి అభిప్రాయ సేకరణ జరుపాలని నిర్ణయించారు. టీడిపి హయాంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజాలలోకి తీసుకెళ్లాలని నిర్ణయిస్తూ తీర్మానం చేశారు. ఈనెల 30 నుంచి మే 28 వరకు ఉభయ తెలుగు రాష్ట్రాలలో, ఇతర రాష్ట్రాలు, ఇతర దేశాలలో 100 సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించారు. పొలిట్ బ్యూరో సమావేశం అనంతరం పార్టీ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు, కాసాని జ్ఞానేశ్వర్, కాలువ శ్రీనివాసులు, రావుల చంద్రశేఖర రెడ్డిలు మీడియాకు వివరాలు అందజేశారు.

# ఎస్టీ కార్పొరేషన్‌ను బలోపేతం చేస్తాం

**- నారా లోకేష్ హామీ**



టీడిపి అధికారంలోకి రాగానే ఎస్టీ కార్పొరేషన్ ను బలోపేతం చేసి నిధులు కేటాయిస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్రలో భాగంగా మంగళవారం పెనుగొండ నియోజకవర్గం మిషన్ తండా లో పాలసముద్రం ఎస్టీ సామాజిక వర్గీయులు లోకేష్ ను కలిసి సమస్యలు విన్నవించారు. వారి సమస్యలపై లోకేష్ సానుకూలంగా స్పందించారు. టీడిపి ప్రభుత్వ హయాంలో ఎస్టీల సంక్షేమానికి ప్రవేశపెట్టిన పథకాలను జగన్ ప్రభుత్వం రద్దుచేసి ఎస్టీలకు తీరని అన్యాయం చేసిందని లోకేష్ విమర్శించారు. ఎస్టీల సంక్శేమానికి మాత్రమే ఖర్చు చేయాల్సిన రూ. 5,355 కోట్ల సబ్ ప్లాన్ నిధులను వైసీపీ ప్రభుత్వం ఇతర పథకాలకు దారిమళ్లించిందన్నారు. మారుమూల గిరిజన తండాలకు బస్, రహదారి సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. గిరిజనుల సంక్షేమానికి పాటుపడే చంద్రన్నాను ముఖ్యమంత్రిని చేసేందుకు సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.



పెనుకొండ నియోజకవర్గంలో నా పాదయాత్ర సాగుతున్నప్పుడు నేషనల్ అకాడమీ ఆఫ్ కస్టమ్స్, పరోక్ష పన్నులు మరియు నార్కోటిక్స్ చూశాను. రాష్ట్ర విభజన తరువాత కేంద్రసంస్థల స్థాపనకి నాటి టిడిపి ప్రభుత్వ హయాంలో చంద్రబాబు గారు చొరవతో భూములు కేటాయించగా ఏర్పాటైన సంస్థ ఇది. ఐఏఎస్ శిక్షణకి ముస్సోరి, ఐపీఎస్ ట్రైనింగ్ కోసం హైదరాబాద్‌లో ఉన్న కేంద్రాల మాదిరిగానే.. ఇది ఐఆర్ఎస్ అధికారుల శిక్షణా కేంద్రం.